కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 10, జూలై 2025
16 పేజీలు




- మోదీ స్ఫూర్తితోనే సైకిళ్ల పంపిణీ
- విద్యారంగానికి ప్రాధాన్యతనిస్తున్న మోదీ సర్కార్
- నా గెలుపుకు ప్రధాన కారణం చిన్నారులే
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌కు ప్రతీక సైకిల్ : కలెక్టర్ పమేలా
- కరీంనగర్‌లో అట్టహాసంగా సైకిళ్ల పంపిణీ

### ప్రభుత్వ స్కూల్ విద్యార్థులందరికీ

# మోదీ కిట్స్



కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పదవతరగతి చదివే విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసే కార్యక్రమానికి హాజరయ్యారు. మొత్తం 20 వేల సైకిళ్లను స్వయంగా కొనుగోలు చేసిన బండి సంజయ్ వాటిని దశల వారీగా పంపణీ చేసే కార్యక్రమానికి బుధవారం శ్రీకారం చుట్టారు. మొదట కరీంనగర్ టౌన్ లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్ తోపాటు టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్వినీ, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, ఆర్డీవో, డీఈవోతో పాటు పలువురు అధికారులు హాజరయ్యారు.

2 లో..

### జగిత్యాల జిల్లా

# అభివృద్ధికి ప్రత్యేక కృషి..



16వ పేజీలో...

అన్ని రంగాల్లో ముందు ఉంచుతా..
పుష్కరాల వరకు ధర్మపురి క్షేత్రాన్ని తీర్చిదిద్దుతాం..
పేదలకు అండగా నిలుస్తా.
రైతులకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక దృష్టి సారించండి..
అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి..
నిధులు తెచ్చే బాధ్యత నాది..
ప్రభుత్వ పథకాలు పేదలకు అందేలా చూడాలి : మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్









2వ పేజీలో...

### పిలేరు టు కరీంనగర్.. వయా జమ్మికుంట..

15కిలోల గంజాయి పట్టివేత : ఏసిపి మాధవి
నలుగురి అరెస్టు, రిమాండ్

# ప్రభుత్వ స్కూల్ విద్యార్థులందరికీ మోదీ కిట్స్ ఇస్తా

## మోదీ స్ఫూర్తితోనే సైకిళ్ల పంపిణీ
## విద్యారంగానికి ప్రాధాన్యతనిస్తున్న మోదీ సర్కార్
## నా గెలుపుకు ప్రధాన కారణం చిన్నారులే
## కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌కు ప్రతీక సైకిల్ : కలెక్టర్ పమేలా సత్పతి
## కరీంనగర్ లో అట్టహాసంగా సైకిళ్ల పంపిణీ



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పదవతరగతి చదివే విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసే కార్యక్రమానికి హాజరయ్యారు. మొత్తం 20 వేల సైకిళ్లను స్వయంగా కొనుగోలు చేసిన బండి సంజయ్ వాటిని దశల వారీగా పంపణీ చేసే కార్యక్రమానికి బుధవారం శ్రీకారం చుట్టారు.మొదట కరీంనగర్ టౌన్ లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్ తోపాటు టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్వినీ, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి,ఆర్డీవో, డీఈవోతోపాటు పలువురు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ....ప్రజలకు నిరంతరం అండగా ఉంటూ సమాజానికి సేవ చేయాలనే మాలో ఎప్పటికప్పుడు స్ఫూర్తినింపిన నాయకుడు ప్రధాని నరేంద్రమోదీ అని అన్నారు.వారి బాటలో నడుస్తూ మాకు చేతనైనంత సాయం చేస్తున్నాం. ఈ సైకిళ్ల పంపిణీ ఆలోచన ఇచ్చిందే జిల్లా కలెక్టర్. బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో బాలికలకు సైకిళ్లు ఇస్తే బాగుంటుందని జిల్లా కలెక్టర్ ప్రతిపాదించారు. ఆ ఆలోచనతోనే టెన్త్ విద్యార్థినీ, విద్యార్థులందరికీ సైకిళ్ల పంపిణీ చేస్తున్నం. ఇవి ప్రభుత్వ నిధులు కావు. అట్లని నేను కోట్లు ఖర్చు పెట్టేంత సంపన్నుడిని కాదు. మా దగ్గరకు వచ్చిన కొందరు కార్పొరేట్ కంపెనీల యాజమానులను మీరు సంపాదించిన సొమ్ములో కొంత సీఎస్సార్ ఫండ్ కింద ఇవ్వాలని కోరితే వారు సానుకూలంగా స్పందించి ఆ నిధులు అందిస్తే వాటితో సైకిళ్లను కొని మీకు పంపిణీ చేస్తున్నా. నేను కూడా చిన్నప్పటి నుండి మీలాగే పేదరికంలో పెరిగిన. ఇక్కడే కాపువాడలో పుట్టి పెరిగిన. తినడానికి ఇబ్బంది పడ్డ. మా తల్లిదండ్రులు మమ్ముల్ని ఎంతో కష్టపడి చదివించారు. కష్టాలు తెలిసిన వ్యక్తిని కాబట్టే మీరు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుని సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో రోల్ మోడల్. ఒడిశా నుండి వచ్చి కష్టపడి పనిచేస్తూ మీఅందరికీ స్ఫూర్తిగా ఉన్నారు. పోలీస్ కమిషనర్ బీహార్ నుండి ఇక్కడికి వచ్చారు. ఆయన తండ్రి మిలటరీలో పనిచేశారు. క్రమశిక్షణతో ఎదిగి వచ్చారు. వీళ్లే కాదు... మహాత్మాగాంధీ, అంబేద్కర్, మోదీ కూడా పేదరికం నుండి ఎదిగిన వాళ్లే. ముఖ్యంగా అంబేద్కర్ ఎన్ని కష్టాలు అనుభవించారో, అంటరానితనాన్ని ఎదుర్కొన్నారే మాటల్లో చెప్పలేం. ఇప్పుడు మీ కష్టాలను తీర్చడానికి మోదీ ఉన్నాడు. మా హయాంలో ఆదుకునే వాళ్లే లేరు.మోదీ ప్రభుత్వం విద్యా రంగానికి ఎనలేని ప్రాధాన్యమిస్తోంది. యూపీఏ హయాంలో (2014 15 బడ్జెట్‌లో) విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728!!కోట్లు మాత్రమే కేటాయిస్తే... ఈ ఒక్క ఏడాదే(2025 26) 1 లక్షా 28 వేల 650!!కోట్ల రూపాయలు కేటాయించింది. అంటే యూపీఏతో పోలిస్తే విద్యా రంగానికి నిధుల కేటాయింపు రెట్టింపు పెరిగింది. ఈ 11 సంవత్సరాల్లో ఒక్క విద్యా రంగానికే దాదాపు 8!!లక్షల కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేశామంటే విద్యా రంగంపై మోదీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. అయితే...ఇన్ని నిధులు ఖర్చు చేస్తున్నా విద్య అనేది 1976 వరకు రాష్ట్ర ప్రభుత్వాల నిధుల విషయానికొస్తే రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కేంద్రం కూడా నిధులు కేటాయిస్తుంది. అయితే పాఠశాలలను నడిపే బాధ్యతను, స్థానిక భాషలో పాఠ్యాంశాలు బోధించే అంశాలను అమలు చేయాల్సింది మాత్రం రాష్ట్ర ప్రభుత్వమే. ఎందుకంటే కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో విద్యా రంగం ముందుకు సాగుతుందనే నమ్మకంతోనే ఈ జాతీయ విద్యా విధానాన్ని మోదీ ప్రభుత్వం తీసుకొచ్చింది.మీకందిస్తున్న సైకిళ్లు మోదీ గిఫ్ట్. అతి త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు అతి త్వరలో "మోదీ కిట్స్"ను అందజేయబోతున్నాం. ఎన్ని వేల మంది ఉన్నా, ఎన్ని లక్షల మంది ఉన్నా వాళ్లందరికీ మోదీ కిట్స్ ను అందిస్తా.తల్లిదండ్రులు ఎంతో పేదరికంలో ఉంటూ మిమ్ముల్ని కష్టపడి చదివిస్తున్నారు. భవిష్యత్తులు ఉన్నత స్థానంలోకి రావాలని కలలు కంటున్నారు. దీనిని ద్రుష్టిలో ఉంచుకుని తలదించుకుని చదవాలి... బాగా చదివి తల ఎత్తుకు తిరిగేలా బతకాలి. మిమ్ముల్ని చదివించేందుకు మీ తల్లిదండ్రులు పడుతున్న బాధలను గుర్తు చేసుకుంటూ బాగా చదవాలి. ఎందుకంటే ప్రజా సంగ్రామ యాత్ర చేస్తున్నప్పుడు ప్రజలు పడుతున్న బాధలను కళ్లారా చూసిన. ఇయాళ నేను ఎంపీగా గెలిచానంటే అందులో 50 శాతం ఓట్లు పిల్లలు తమ కుటుంబ సభ్యులపై ఒత్తిడి తెచ్చి ఓట్లు వేయించుకుని పువ్వు గుర్తుపై ఓటేసేలా చేశారు. నామీద ఇంత అభిమానం కురిపిస్తున్న పిల్లల రుణం ఏ విధంగా తీర్చుకోవాలని నిరంతరం ఆలోచిస్తున్నా. మనస్ఫూర్తిగా నాకు చేతనైనంతా ఈ సమాజానికి,పిల్లలకు సేవ చేస్తున్నా. అందులో భాగంగానే ఈ సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి చేస్తా... నేను ఎంపీగా ఉన్నంత కాలం ప్రతి ఏటా టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లను అందజేస్తా. మోదీ కిట్స్ కూడా అందజేస్తా.సైకిల్ తీసుకున్న వాళ్లంతా నెల రోజుల తరువాత ఆ సైకిల్ ను పూర్తిగా ఫిట్ చేయించుకోవాలి. మీ భవిష్యత్తుకు సైకిల్ ను వాడుకోండి. ఆయురోగ్యాలంతో నిండు నూరేళ్లు వర్ధిల్లుతూ మిమ్ముల్ని కన్న తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని అమ్మవారిని ప్రార్ధిస్తున్నా అని తెలిపారు.టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మాట్లాడుతూ...బండి సంజయ్ సైకిళ్ల పంపిణీ కార్యక్రమం అందరికీ ఆదర్శం. ఇతర ప్రజా ప్రతినిధులు కూడా స్ఫూర్తిగా తీసుకుని దేశవ్యాప్తంగా విద్యార్థులకు సైకిళ్లను పంపీణీ చయాలనే ఆలోచనను తీసుకొచ్చారు. పేదరికం నుండి వచ్చిన మోదీ చాయ్ అమ్ముతూ ప్రధానిగా ఎదిగారు. బండి సంజయ్ కూడా సామాన్య కుంటుంబం నుండి వచ్చి కేంద్ర మంత్రి అయ్యారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదివే విద్యార్థినీ, విద్యార్థులందరికీ 20 వేల సైకిళ్లను ఇవ్వడం గొప్ప విషయం. ఈ క్రెడిట్ అంతా కేంద్ర మంత్రిదే. పిల్లలకు మొదటి ఆస్తి సైకిల్. నాకు కూడా చిన్నప్పుడు సైకిలే నా ఆస్తి. ఆటోలు, బైకులు, కార్లపై స్కూల్ కు వెళ్లి ట్రాఫిక్ కు కారణం కంటే సైకిల్ పై స్కూల్ వెళ్లడమే మంచిది. దీనివల్ల ఎవరిపై ఆధారపడకుండా సమయానికి స్కూల్ కు వెళ్లి వచ్చే అవకాశముంది. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు సైకిల్ అలవాటు చేయాలి. తద్వారా ఫిజికల్ ఫిట్ నెస్ కూడా ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఒక్క మాటలో చెప్పాలంటే సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కు ప్రతీక సైకిల్. బాగా చదివి టెన్త్ క్లాస్ ఫలితాల్లో అగ్రగామిగా నిలవాలి. అట్లాగే భవిష్యత్తులో బాగా చదువుకుని గొప్ప వాళ్లు కావాలని, సమాజంలో మంచి వ్యక్తులుగా రాణించాలని కోరుతున్నా...అనంతరం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూఇది చాలా గ్రాండ్ ప్రోగ్రాం. భేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో కేంద్ర మంత్రి ప్రతిపాదన చేశారు. ఇంత తొందరగా కార్యరూపం దాల్చేలా చేయడం చాలా గొప్ప విషయం. మనస్ఫూర్తిగా కేంద్ర మంత్రికి అభినందనలు చెబుతున్నా. సైకిల్ పై జాగ్రత్తగా వెళ్లాలి. లేకుంటే ప్రమాదాలు జరిగే ప్రమాదముంది. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్....ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదివే విద్యార్థులకు సైకిల్ ఇవ్వాలనే ఆలోచనను కేంద్ర మంత్రి బండి సంజయ్ తొలుత మాతో పంచుకున్నారు. ఒక చిన్న ఆలోచన ఇంత పెద్ద కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం చాలా గొప్ప విషయం. అది కేంద్ర మంత్రికే చెల్లింది. టెన్త్ విద్యార్థులకు స్పెషల్ క్లాసులుంటాయనే ఉద్దేశంతో వారికి ఆర్థిక భారం కాకుండా ఉండేలా ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం. ఇందులో భాగస్వాములం కావడం చాలా ఆనందంగా ఉంది.



# పిలేరు టు కరీంనగర్.. వయా జమ్మికుంట..

## 15కిలోల గంజాయి పట్టివేత
## నలుగురి అరెస్టు.. రిమాండ్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడు లేని విధంగా గంజాయి, ఇతరత్ర మాదక ద్రవ్యాల రవాణాపై డేఘా కండ్లతో పరిశీలిస్తూ, యువత మత్తులో మునిగిపోకుండా చేపడుతున్న కార్యక్రమాలు ఇప్పుటిప్పుడే చేయుత నిస్తున్నాయి. అందులో భాగంగానే కరీంనగర్ జిల్లా హుజురబాద్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని జమ్మికుంట పట్టణ శివారులో మంగళవారం సాయంత్రం స్థానిక పోలీసులకు ఉన్న పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసుల సహకారంతో స్థానిక ఎఫ్‌సిఐ గోడాంల సమీపంలో నిఘా వేసిన పోలీసులకు రెండు బైకులపై నలుగురు వ్యక్తులు ఐదు ప్యాకింగ్‌లలో గంజాయి తరలిస్తుండగా, పోలీసులు వల పన్ని పట్టుకున్నట్లు హుజురాబాద్ ఎసిపి వి మాధవి బుధవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కరీంనగర్ పట్టణానికి చెందిన యండి అఫ్రీద్, పాశం తరుణ్, జంగం శశిప్రీతం, బండి పూర్ణచందర్‌లు నలుగురు గత కొంత కాలంగా ఆంధ్ర ప్రాంతంలోని పిలేరు సరిహద్దుల నుండి కరీంనగర్‌కు గంజాయి సరఫరా చేస్తూ, చిన్న చిన్న ప్యాకింగ్‌లుగా చేసి, అమ్ముకుంటున్నారని, ఆ దిశలోనే పక్కా సమాచారం మేరకు జమ్మికుంట ఎస్సై సతీష్, హెడ్ కానిస్టేబుల్ మహ్మద్ యాకుబ్, కానిస్టేబుళ్లు అబ్దుల్ ఖదిర్, రాజేందర్‌లు మాటువేసి పట్టుకున్నారని ఎసిపి వెల్లడించారు. పట్టుబడ్డ నిందితుల నుండి సుమారు 4లక్షల రూపాయల విలువ చేసే 15కిలోల గంజాయి, రెండు బైకులు, నాలుగు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు ఎసిపి మాదవి తెలిపారు.

### తలిదండ్రులకు ఎసిపి సూచనలు..

హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో పలు మండలాలలో హైస్కూల్ విద్యార్థులు మొదలుకుని, ఇంటర్, డిగ్రీ ఉన్నత విద్య చదివే విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని, వాటిని అరికట్టడానికి తమ వంతుగా కృషి చేస్తున్నామని, తలిదండ్రులు తమ పిల్లలపై దృష్టి సారించి, వారు ఏం చేస్తున్నారు.. ఎక్కడికి వెళ్తున్నారు...? ఇంటికి ఏ టైంకు వస్తున్నారు.. దృష్టి సారించాలని ఎసిపి మాధవి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేసారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడిన యువతను వారి మూత్రాన్ని సాంపిల్‌గా తీసుకుని వారిని గుర్తించవచ్చుని, అలాంటి శాస్త్ర పరికరాలు పోలీస్ శాఖ వద్ద ఉన్నాయని, ఎసిపి మాధవి వెల్లడించారు. డివిజన్ పరిధిలో ఎక్కడైన గంజాయి, ఇతరత్ర మాదకద్రవ్యాల ఆచూకీ ప్రజల దృష్టికి వస్తే సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని అందరం కలిసి కృషి చేస్తేనే.. ఈ సమాజాన్ని మత్తురహిత సమాజంగా ముందుకు తీసుకెళ్లగల్గుతామని ప్రజలు సహకరించాలని ఎసిపి మాధవి విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశం అనంతరం అరెస్టు చేసిన నలుగురు నిందితులను రిమాండ్‌కు పంపారు. ఈ కార్యక్రమంలో ఎసిపి మాధవితో పాటు సిఐ రామకృష్ణ గౌడ్, ఎస్సై సతీష్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్ల కు క్యాలెండర్ రూపొందించాలి.. తపస్..

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లకు శాశ్వత ప్రాతిపదికను ఒక క్యాలెండర్ రూపొందించి ఏటా బదిలీలో ప్రమోషన్లు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర సహాధ్యక్షుడు అయిల్నేని నరేందర్ రావు జిల్లా అధ్యక్షులు బోనగిరి దేవయ్య లు పేర్కొన్నారు..బుధవారం పట్టణములోని పలు పాఠశాలల్లో తపస్ సభ్యత్వాన్ని నమోదు ప్రారంభించి మాట్లాడారు. ఇటీవల రిటైర్మెంట్లు ప్రారంభమైన నేపథ్యంలో వందలాదిగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ అవుతున్నాయని పాఠశాలల్లో బోధనకు ఆటంకం కలగకుండా ప్రతి ఏటా బదిలీలు ప్రమోషన్లు నిర్వహించడానికి వేసవి సెలవులలో పూర్తి చేసేలా ఒక క్యాలెండర్ను ఏర్పాటు చేయాలని వారు వివరించారు.. అవసరమైతే నెలవారి ప్రమోషన్లు ఇవ్వాలని సూచించారు. దీనివల్ల పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత సులభంగా తీరుతుందని వారన్నారు. ఈ విషయమై విద్యాశాఖ అధికారులు నిర్ణయం తీసుకోవాలని వారి విజ్ఞప్తి చేశారు.. ప్రస్తుతం రాష్ట్రంలో వెంటనే ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీలు చేపట్టాలని ప్రమోషన్ల ద్వారా ఖాళీ అయిన పోస్టులకు డీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి సురేందర్ పట్టణ ప్రధాన కార్యదర్శి కట్టా రామకృష్ణ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు..



# నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ర్యాలీ

## తహసిల్దార్ కార్యాలయంలో వినతి

ఓదెల ప్రభాతవార్త:



కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని 29 కార్మిక చట్టాలను పునర్దురించాలని, కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించడానికి, కార్మికులకు నష్టం చేసి, పెట్టుబడిదారులకు, యాజమాన్యాలకు లాభం చేసే 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలనిప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలిపి వేయాలని, కార్మికులందరికి కనీస వేతనం నెలకు 26 వేలు నిర్ణయించి ఇవ్వాలని తదితర డిమాండ్స్ కేంద్ర, రాష్ట్ర కార్మిక, ఉద్యోగ సంఘాలు 2025 జూలై 9న దేశవ్యాప్త సమ్మె పిలుపునిచ్చాయి అందులో భాగంగా బుధవారం మండల కేంద్రంలో వివిధ రంగాల కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ మహేష్ కు వినతి పత్రం అందజేసినారు ఈ సందర్భంగా సిఐటియు కార్మిక సంగం నాయకులు మాట్లాడుతూ 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి, 29 పాత కార్మిక చట్టాలను పునఃపరిశీలించాలి. 2. కనీస వేతనం నెలకు 26 వేలుగా నిర్ణయించి ఇవ్వాలి. 3. రాష్ట్ర ప్రభుత్వం 8 నుండి 10 గం॥ల పనిగంటలు పెంచుతూ జారీ చేసిన 282 జి.ఓ. ను రద్దు చేయాలి. 4.గ్రామపంచాయితీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి. మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలి 5.ఆశ కార్యకర్తలకు ఫిక్స్ వేతనం ఇవ్వాలి, పని భారం తగ్గించాలి.6.అంగన్వాడి టీచర్లను, ఆయాలను కార్మికుల చట్టాల పరిధిలో తేవాలి.7. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి. 8. సింగరేణి, ఎన్టీపీసీ, ఎల్ఐసి, రైల్వే, బ్యాంకులు తదితర ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల జిల్లా, మండల నాయకులతోపాటు వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు

## ముగ్గురికి పునర్జన్మను ఇచ్చిన అవయధాత రామకృష్ణ

ఓదెల ప్రభాతవార్త:



అవయవ దాత తుమ్మ రామకృష్ణ సంస్మరణ సభను నిర్వహించిన కుటుంబ సభ్యులు అలాగే సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు వారి కుటుంబ సభ్యులకుఅభినందనలు తెలిపిన సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, మాజీ సర్పంచ్ ఉప్పుల సంపత్ పది రోజుల క్రితం రెండు కిడ్నీలు,లివర్ మూడు అవయవాలు దానం చేసి ముగ్గురి ప్రాణాలను కాపాడిన కీ.శే.తుమ్మ రామకృష్ణ సంస్మరణ సభను వారి స్వగృహం గుంపులలో కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు.ఇందులో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి పాల్గొని వచ్చిన బంధు మిత్రులకు అవయవ, శరీర,నేత్ర దానాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గుంపుల మాజీ సర్పంచ్ సంపత్ పాల్గొని సదాశయ ఫౌండేషన్ జ్ఞాపికను భార్య రాజనిర్మల కూతురు ప్రవళిక, కుమారుడు ప్రణయ్ లకు అందజేసి అభినందనలు తెలిపారు విషాదంలోను అవయవ దానం చేసి ముగ్గురికి పునర్జన్మను ప్రసాదించిన కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ,కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ,ప్రచార కార్యదర్శి వాసు ,గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు రమేష్ ఓదెల మండల అధ్యక్షులు డా.వేణు ప్రధాన కార్యదర్శి క్యాతం.మల్లేశం ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, మేర్గ.సారంగం క్యాతం.వెంకటేశ్వర్లు ధన్యవాదాలు తెలిపారు .

## ఆర్థిక ఇబ్బందులతో గడ్డి మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ మోతే గ్రామానికి చెందిన సంగేపు చందు కుమార్ తండ్రి పేరు గంగరాజు 22 సంవత్సరాలు ఆర్థిక ఇబ్బందులు ఒంటరితనం వలన బాధపడి మోతే గ్రామ శివారులోని నల్లగుట్ట వద్ద 2025 జూలై 06 వ తేదీన గడ్డి మందు తాగడంతో చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తుండగా 2025 జూలై 09 తేదీ రోజున తెల్లవారుజామున 2 గంటల 50 నిమిషాలకు చికిత్స పొందుతూ సంగేపు చందు కుమార్ చనిపోయినాడు మృతుడి అన్న సంగేపు రాజకుమార్ ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## సమావేశ ఏర్పాట్ల పరిశీలన

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 బంగ్లాస్ ఏరియాలోని ఇల్లందు క్లబ్‌లో నేడు నిర్వహించనున్న 19వ ఏరియా లెవల్ త్రైపాక్షి క రక్షణ సమావేశంకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లు, ప్రణాళికలను అధికారులతో కలిసి జిఎం డి.లలిత్ కుమార్ పరిశీలించారు. ఈ సమావేశంలో రక్షణ, సంక్షేమం, సివిల్, ఆసుపత్రికి సంబంధించి వివిధ యూనియన్ల నుండి వారి సలహాలు, సూచనలు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అన్ని గనులు, ఉపరితల గనులకు సంబంధించిన వివరాలను పూర్తి స్థాయిలో సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ త్రైపాక్షిక రక్షణ సమావేశంకు సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లను చేపట్టాలని వివిధ డిపార్ట్ మెంట్ల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎస్ఓటూజిఎం ఆంజనేయప్రసాద్, ఏజంట్ చిలుక శ్రీనివాస్, ఏరియా సేఫ్టీ అధికారి సాయి ప్రసాద్, డిజిఎం ఫారెస్ట్ కర్ణ, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఐటి మేనేజర్ రాజేష్, ఏరియా వర్క్‌షాప్ చంద్రశేఖర్, సివిల్ సూపర్ వైజర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ సర్కారు కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

ఇప్పటికైనా మోడీ సర్కారు కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని సింగరేణి కార్మిక సంఘాల జెఏసి నాయకులు అన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 ఆపరేషన్స్ సైట్, ఆఫీస్ గేట్ వద్ద ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో జెఏసి నాయకులు సమ్మె ప్రభావాన్ని పరిశీలించారు. సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైవి రావు, డిటి రావు, మల్లేష్, బంక శేఖర్, చల్ల శేఖర్, కుమ్మరి శ్రీనివాస్, సంజీవ్, నాగెల్లి సాంబయ్య, పింగిలి సంపత్ రెడ్డి, దేవ శ్రీనివాస్, సైన్ల సత్యనారాయణ, ఎన్.శ్రీనివాస రావు, జి.వెంకటస్వామి, ప్రవీణ్ రెడ్డి, రవికుమార్, రామచంద్రరావు, చంద్రయ్య, రాజన్న, తిరుపతి, ఐరేని ఉదయ్, జగదీష్ తదితరులున్నారు.



# నేరాలు-దారుణాలు

## పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని కొలనూరు గ్రామానికి చెందిన మాటేటి రాజేశం తండ్రి కనకయ్య 46 కులం పద్మశాలి అనే వ్యక్తి కి వివాహము అయ్యి విడాకులు కావడం వలన ఒంటరితనముతో మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది 8 జూలై 2025 ఉదయం 9 గంటలకు ఇంటిలో ఎవరూ లేని సమయంలో తన సొంత ఇంటిలో ఏదో పురుగుల మందు తాగగా కుటుంబ సభ్యులు గమనించి ఎంజీఎం వరంగల్ ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకురాగ చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి తొమ్మిది గంటలకు మరణించాడని మృతుడి అన్న మాటేటి గణేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నామని పోత్కపల్లి ఎస్సై దికొండ రమేష్ తెలిపినారు.

## చందుర్తిలో కుక్కల దాడి

### -పది మందికి గాయాలు

చందుర్తి,జులై09: ప్రభాతవార్త:

కుక్కల దాడిలో పది మందికి గాయాలైన ఘటన చందుర్తి మండల కేంద్రంతో పాటు మల్యాల,ఎన్గల్,ఆశిరెడ్డిపల్లి తిమ్మాపూర్ గ్రామాల్లో చోటు చేసుకుంది. బాధితులు స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఎడతెరిపి కురుస్తున్న వర్షాలకు ఇంటి వద్ద ఉన్న స్థానికులపై పరిసరాల్లో తిష్ట వేసిన కుక్కలు ఒకసారిగా దాడి చేయడంతో పలువురికి స్వల్ప గాయాలు కాగా చందుర్తి మండల కేంద్రానికి చెందిన బత్తుల సుందరమ్మ,లింగంపల్లి బాబు, మల్యాల గ్రామానికి చెందిన మల్లారపు లక్ష్మి ్మ లకు తీవ్ర గాయాలముగా మెరుగైన వైద్యం కోసం వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించినట్టు వైద్యులు వెల్లడించారు. చందుర్తి ప్రాథమిక వైద్య సిబ్బంది కుక్క కాటు బాధితులను పట్టించుకోవడం లేదంటూ ఆరోపణలు వస్తున్నాయి.

## స్థిరమైన సమాజం నిర్మాణంలో సహకార సంస్థలు కీలక పాత్ర

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రపంచ వ్యాప్తంగా స్థితిస్థాపకమైన, సమానమైన, స్థిరమైన సమాజం నిర్మాణంలో సహకార సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా సహకార అధికారి శ్రీమాల అన్నారు. సహకార సంస్థల వల్ల సభ్యులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 2024లో 2025 అంతర్జాతీయ సంవత్సరంగా ప్రకటించింది. ఇందులో భాగంగా పెద్దపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థినులకు మెరుగైన ప్రపంచ నిర్మాణానికి సహకార సంఘాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. జిల్లా సహకార అధికారి శ్రీమాల పాల్గొని మాట్లాడారు. అనంతరం సహకార సంఘం ఆధ్వర్యంలో విద్యార్థినులకు నోటు పుస్తకాలు, పెన్నులు అంగజేశారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్ నోడల్ అధికారి కల్పన, కాకతీయ సహకార సంస్థ శిక్షకులు శ్రీరామోజు వెంకటేశ్వర్లు, సహకార కేంద్ర బ్యాంకు మేనేజర్ నితిన్ రావు, సూపర్ వైజర్ సాగర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి, జిల్లా సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్లు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, పెద్దపల్లి ప్రాథమిక సహకార సంఘం కార్యదర్శి మదన్ మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

# కోరుట్లలో దేశవ్యాప్త సమ్మె కార్మికుల భారీ ప్రదర్శన



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక సంఘాల పిలుపుమేరకు ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మికులు తో భారీ ప్రదర్శన నిర్వహించారు. బుధవారం రోజున కోరుట్ల డివిజన్ కేంద్రంలో ఏఐటియుసి అనుబంధ కార్మిక సంఘాలైన మున్సిపల్ వర్కర్స్ మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ అమాలి కార్మికులు బీడీ కార్మికులతో భారతదేశంలోని కేంద్ర జాతీయ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కార్మిక సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుండి జాతీయ రోడ్డు వెంట ఆర్డిఓ కార్యాలయం చేరుకొని ధర్నా, నిర్వహించి ఆర్డిఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు తో పాటు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కనీస పెన్షన్ రూ.9వేలు ఇవ్వాలని సామాజిక భద్రత కల్పించి అంగన్వాడి మధ్యాహ్న భోజనం, ఆశ వర్కర్లను ప్రభుత్వ స్కీం వర్కర్లుగా గుర్తించాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ బీమా సౌకర్యం కల్పించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని, డిమాండ్ల తో ఎర్రజెండాలు చేతగూని నినాదాలు చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి కార్మిక ఉద్యోగ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించాలని కోరారు. జూలై 21 నుండి ఆగస్టు నెల చివరి వరకు జరిగే పార్లమెంటు సమావేశ సందర్భంగా ఛలో ఢిల్లీ ప్రోగ్రాం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నేతలు సాయికుమార్, గంగారం, ముత్తయ్య, పద్మ, చిన్నవేని దశరథం, గంగు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన గోరింటాకు సంబరాలు

కోరుట్ల, ప్రభాతవార్త :



ఆషాడ మాసం సందర్భంగా కోరుట్ల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన గోరింటాకు సంబురాలు ఎంతగానో అలరించాయి. మన సాంప్రదాయం ప్రకారం ఆషాడమాసంలో గోరింటాకు పెట్టుకుంటే ఎలాంటి వ్యాధులకు గురి కాకుండా ఆరోగ్యంగా ఉండవచ్చుని, వర్షాకాలం ప్రారంభంలో వచ్చే వ్యాధులను తట్టుకునే శక్తి ఉంటుందని కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ హారిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, అధ్యాపక బృందం, అధిక సంఖ్యలో విద్యార్థినిలు పాల్గొన్నారు.

## సాయి జీనియస్ హైస్కూల్లో అంగరంగ వైభవంగా ఆషాఢ మాసం బోనాలు ఉత్సవాలు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని భీముని దుబ్బ సాయి జీనియస్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆషాడ మాసంలో జరుపుకొనే బోనాల ఉత్సవాలు పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాలలో అమ్మవారికి బోనాలు నైవేద్యం వండి బోనాలను అలంకరించి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనము సమర్పించి అందర్నీ చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చౌకి రమేష్, పాఠశాల ప్రిన్సిపాల్ చౌకి సుధ మాట్లాడుతూ తెలంగాణలో అనాదిగా వస్తున్న ఆచార వ్యవహారాల బోనాల ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. అంతరించిపోతున్న మన సంస్కృత,సంప్రదాయాలను మరవకూడదని వాటిని కాపాడవలసిన బాధ్యత మనపై ఉన్నదని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ బోనాలు ఉత్సవాల్లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మేడిపల్లి నూతన ఎస్ఐ గా మాడ శ్రీధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

మేడిపల్లి, ప్రభాతవార్త :




మేడిపల్లి మండల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా మాడ శ్రీధర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్ఐ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందు బాటులో ఉంటూ, శాంతి భద్రతలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తానన్ధి అందుకు సహకరించాలని ప్రజలను కోరారు. అసాంఘిక, చట్టవ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని!! హెచ్చరించారు.

## పాప పరిహారిని ఏకాదశి వ్రతం

బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరశర్మ



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** ఈ జన్మతో పాటూ గత జన్మలో కూడా మనం చేసిన పాపాలకు పరిహారాన్ని అనుగ్రహించే శక్తివంతమైనది ఏకాదశి వ్రతమని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో ఖశ్రీ నారద మహా పురాణ సప్తాహంఖ 6వ రోజు బుధవారం వైభవంగా జరిగింది. సమితి శాశ్వత సభ్యులు గుండేటి భృగుమహర్షి, గొడ్డుబార్ల రాజగంగారం దంపతులు గురు వందనం చేశారు. ప్రవచనంలో భాగంగా ఏకాదశి రోజున ఉపవాసం ఉండే వ్రత మహత్యం చాలా గొప్పదన్నారు. రుక్మాంగద మహారాజు ఏకాదశి వ్రతాన్ని భంగం చేయడానికి మోహిని అవతరించి ఎంత ప్రయత్నించినా, ఆయన వ్రతం తప్పకుండా ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డాడని పేర్కొన్నారు. నదులన్నింటిలో గంగ అత్యంత పవిత్రమైనదని, గంగా స్నానం ఎంతో పుణ్యఫలమైనదని పేర్కొన్నారు. గంగ వద్దకు వెళ్లి స్నానం చేయలేకపోయినా, మనం ఇంట్లో స్నానం చేసే సమయంలో 3సార్లు ఖగంగాఖ అని స్మరిస్తే చక్కటి ఫలితం ఉంటుందని డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, పురాణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజు, నిర్వాహకులు మర్రి శంకరయ్య, చౌడారపు శ్రీనివాస్, వొటూరి చిన్న రాజన్న, ఎనుగందుల శ్రీనివాస్, కట్టెకోల జనార్ధన్, వనపర్తి చంద్రం, చక్కరి వెంకటేశ్వర్, పడిగెల పవన్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 77వ వ్యవస్థాపక దినోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త :

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 77వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం ముందు నిర్వహించారు. ముందుగా ఏబివిపీ జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూదేశవ్యాప్తంగా సర్వవ్యాపి సర్వస్పర్శిగా విస్తరిస్తున్న ఏబీవీపీ సామాజిక రుగ్మతలను రూపిమాపి, దేశ భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తున్న విషయం అభినందనీయమన్నారు. జాతీయ విద్యార్థి దినోత్సవ స్ఫూర్తితో ఏబీవీపీ కార్యకర్తలు, విద్యార్థిని విద్యార్థులు, యువతీయువకులు దేశసేవలో సామాజిక లక్ష్యాల సాధనలో నిమఘ్నం కావాలన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ పెండెం గణేష్, గట్ల శివ ప్రసాద్, పోతుగంటి శ్రీనివాస్, లవకుమార్, సంజీవ్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి నిధుల మంజూరీ

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్లలోని 28వ వార్డులో గల అన్నపూర్ణ దేవి ఆలయానికి బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ కే.ఆర్ సురేష్ రెడ్డి నిధులు రూ. 1లక్ష 50వేల విలువగల ప్రొసీడింగ్ పత్రాన్ని దేవాలయ కమిటీ సభ్యులకు అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బట్టు సునీల్, శరత్, గంగాధర్లతో పాటు సంఘ, ఆయన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై చిరంజీవి గారికి స్వాగతం మరియు సన్మానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణ పోలీస్ స్టేషన్కు నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన చిరంజీవిని జగిత్యాల జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర జలకడుగు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెరుకు సమ్మయ్య, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుంటల వికాస్ ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మారంపల్లి ప్రశాంత్, చెరుకు శ్రీశాంత్, మారంపల్లి ప్రణీత్ , ఇప్పలక్ష్మణ్, వారకనాడు సాయి తదితరులు పాల్గొన్నారు..

## తడి, పొడి చెత్తపై అవగాహన ఒక మార్పు అభివృద్ధికి మలుపు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 ప్రణాళికలో భాగంగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ ప్రజలకు తడి, పొడి, హానికరమైన చెత్త, హోమ్ కంపోస్టింగ్, 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడకం నిషేధం పై వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పలు వార్డులలో జరిగిన పారిశుద్ధ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ మీ ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి, మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని, తడి చెత్తను కంపోస్ట్ సెంటర్ కు తరలించి ఎరువుగా తయారు చేయటం జరుగుతుందన్నారు. పొడి చెత్తను డి.ఆర్. సి. సి, సెంటర్ కు తరలిస్తామని, పట్టణ ప్రజలు తమ ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి, హానికార చెత్తలు గా వేరు చేయుటకు ప్రజలందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా టి.ఎం.సి శ్రీరామ్ గౌడ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ ,వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# పీఎం శ్రీ బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో పీఎం పోషణ్ కిచెన్ గార్డెన్ ఏర్పాటు

బీర్ పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో బుధవారం రోజున పీఎం శ్రీ బీర్పూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఎల్.ఎఫ్.ఎల్ హెచ్ ఎం ఆధ్వర్యంలో 2025 26 అకాడమిక్ ఇయర్ లో పిఎం పోషణ్ లో భాగంగా కూరగాయల తోట కిచెన్ గార్డెన్ ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. తాజా కూరగాయలను, ఆకుకూరలను విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం అందించడం ద్వారా విద్యార్థులకు రక్తహీనతను తగ్గించడానికి,ఆరోగ్యంగా ఉండడంతోపాటు అభ్యాసనంలో చురుకుగా పాల్గొని జ్ఞాపకశక్తి పెంపొందించడానికి మరియు ఈ.వీ.ఎస్ సైన్స్ పాఠ్యాంశంలో ప్రత్యక్ష జ్ఞానాన్ని పెంపొందించడానికి ఉపయోగపడుతుందని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అవగాహన చేశారు.అనంతరం పాఠశాల ఆవరణలో వివిధ రకాల మొక్కల నారు టమాటా, వంకాయ, మిర్చి, క్యాబేజీ, కాలీఫ్లవర్, మొక్కలను శ్రీ పెద్దచెప్పల్లి ఎల్లమ్మ తల్లి విజిటేబుల్ నర్సరీ జగిత్యాల దగ్గరగా ఉన్న రాజారంలో కొనుగోలు చేసి వివిధ రకాల విత్తనాలు పాలకూర, బీరకాయ, బెండకాయ, క్యారెట్, చిక్కుడు ,సొరకాయ,



కాకరకాయ, కొత్తిమీర, మెంతి విత్తనాలను కొనుగోలు చేసి నాటమని తెలిపారు.మొక్కల సంరక్షణ కొరకు చుట్టూ నాలుగు వైపులా కంచెను ఏర్పాటు , మొక్కలు ఏపుగా పెరగడానికి రసాయనిక ఎరువులకు బదులుగా పైపు కంపోస్ట్ మరియు వర్మి కంపోస్ట్ ద్వారా సేంద్రియ ఎరువులను కిచెన్ గార్డెన్ కు ఉపయోగిస్తున్నామన్నరు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ సముద్రాల శ్రీలత, ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి, భోగ నాగరాణి, బి .స్వరూప ,బి.లలిత, బి .మోనిక మరియు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# దుబ్బ రాజన్నను దర్శించుకున్న మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

సారంగాపూర్ ప్రభాత వార్త:







సారంగాపూర్ మండలంలోని పెంబట్ల కోనాపూర్ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో బుధవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలలో పాల్గొని రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారుఅనంతరం దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారుమాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ...దుబ్బ రాజేశ్వర స్వామి వారి క్షేత్రం కేవలం సారంగాపూర్ మండలానికి పరిమితం కాకుండా యావత్ ఉత్తర తెలంగాణ ప్రాంతానికి చాలా పవిత్రమైన పుణ్యక్షేత్రం ఇటువంటి పవిత్రమైనటువంటి పుణ్యక్షేత్రానికి నిర్మాణ కార్యక్రమాలలో సేవ చేసే అటువంటి గౌరవ సభ్యులకు లభించడం వారికో విధంగా పూర్వ జన్మ సుప్రితంగా భావించాలి భగవంతుడు వారికి కల్పించినటువంటి అవకాశం వారు భక్తిశ్రద్ధలతో ప్రతి సంవత్సరం విస్తరింప బడుతుంది కావలసినటువంటి మౌలిక సదుపాయాల కల్పన ప్రధానం త్రాగునీటి సౌకర్యం గాని కోనేరు స్థానాల సౌకర్యం కాని వసతి సంబంధించి కానీ ముఖ్యంగా శివరాత్రి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు శివరాత్రి ఉత్సవాల సందర్భంగా లక్షల సంఖ్యలో వస్తారుఅని అన్నారుభక్తులకు మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టాలి అని అన్నారుప్రభుత్వ పరంగా మీకు ఏ విధమైన సౌకర్యాలు నిధులు సమకూర్చటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారురాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మంత్రి వర్యులు కొండ సురేఖ దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత రెండు సంవత్సరాలు దైవ క్షేత్రానికి అన్నిటికీ కూడా విస్తరింప చేయాలని భక్తులలో ఒక దార్మరికచింతన పెంపొందింప చేయాలని ప్రయత్నం చేయడం జరుగుతుందో దానికి అందరం కూడా తోడు ఉండాలని కోరుతున్నాను అని అన్నారునూతన కమిటీ సభ్యులు దుబ్బ రాజన్న దైవక్షేత్రం నిర్మాణ పనులలో బాధ్యత నిర్వహించబడే విధంగా మా మిత్రులకు అందరికీ కూడా గతంలో నుండి సేవ తత్వంతో ఉన్నవారు అవకాశం కల్పించబడడం జరిగింది వారందరినీ అభినందిస్తున్నాను అని అన్నారు లభించిన ఈ అవకాశం సద్వినియోగం అయ్యే విధంగా దైవచింతనతో మీ యొక్క బాధ్యతలు నిర్వహించి దైవ క్షేత్రాన్ని మరింత విస్తరింప చేయాలని కోరుతున్నాను అని అన్నారు ఈ కార్యక్రమం లో ఆలయ అధికారులు, రినోవేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వనమహోత్సవం కార్యక్రమం

బీర్పూర్-ప్రభాతవార్త.



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కోల్వాయి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వన మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా ,పాఠశాలలో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించి పాఠశాల ఆవరణలో పండ్లు, పూలు మరియు కూరగాయల చెట్లను విద్యార్థులు ఉపాధ్యాయులు పోషకులు కలిసి నాటడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు సత్యరాజ్ తెలిపారు. కార్యక్రమా నంతరం విద్యార్థిని విద్యార్థులకు ప్రకృతి గొప్పదనం గురించి అడవుల ప్రాధాన్యత గురించి చెట్లను పెంచడం వాటిని రక్షి ంచడం వాటి ప్రాముఖ్యత గురించి వివరించి మానవుని మనుగాడ కొనసాగాలంటే చెట్లు మాత్రమే పెంచాలని జీవం మనుగడకు చెట్ల పంపకం ఎంతో ముఖ్యమని మానవుడు జీవించడానికి అన్నిటికంటే ముఖ్యమైన ఆక్సిజన్ పచ్చని చెట్ల నుండి లభిస్తుందని అందుకే ప్రతి ఒక్కరు చెట్లను నాటీ అడవులను కాపాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలిచాల సత్యరాజు ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సంఘభపట్ల అనురాధ ,కేశినేని మోనిక ,గంప కిరణ్ కుమార్ ,బోయిని చంద్రశేఖర్ ,వోడ్నాల రాజశేఖర్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# విద్యుత్తు ఉద్యోగుల విధుల బహిష్కర కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;




దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థల న్నింటిని ప్రైవేటీకరించే దిశగా అడుగులు వేస్తున్న కేంద్ర ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ, ఉత్తరప్రదేశ్ విద్యుత్ ఉద్యోగుల సమ్మెకు సంఘీ భావంగా, జాతీయ విద్యుత్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు జులై 9 బుధవారం రోజున దేశవ్యాప్త విద్యుత్ ఉద్యోగులవిధుల బహిష్కరణ పిలుపునిచ్చింది.ఇందులో భాగంగా జగిత్యాల విద్యుత్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి సర్కిల్ ఆఫీస్ లో విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమం లొ చైర్మన్ జి.చేరాలు కన్వీనర్ ఆరుముల్ల ప్రసాద్ కొచైర్మన్ యన్.రామ్ జి,కొకన్వీనర్ పి. వరుణ్ కుమార్ ఓసి,బిసి, ఎస్సి, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్స్ పలు కార్మిక సంఘాల నాయకులు, విద్యుత్ ఉద్యోగులందరు పాల్గొన్నారు.

# గ్రామ సంఘాలతో మహిళా శక్తి సంబరాలు

ఎండపల్లి ప్రభాతవార్త:



మండలంలోనిఅన్ని గ్రామ సంఘాలలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు అన్ని రంగాలలో పెద్దపీట వేయడం జరిగింది. అందులో భాగంగా ప్రతి మహిళను కోటీశ్వరులుగా చేయడం కోసం మహిళా సంఘాలలో ప్రతి ఒక్కరికి ఆర్థిక చేయూత కల్పిస్తూ వారికి ఉచిత బస్సు మరియు వడ్డీ లేని రుణం, చదువురాని మహిళలను చదువుకునే విధంగా ఉల్లాస్ కార్యక్రమం ద్వారా చదువు నేర్పిస్తూ మధ్యలో చదువు ఆపేసిన మహిళలకు ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్ అవకాశాలు కల్పిస్తూ, లోన్ బీమా, ప్రమాద బీమాను కల్పిస్తూ వారికి ఆర్థిక స్వావలంబన చేకూరుస్తుంది. అన్ని రంగాలలో మహిళలు ముందు ఉండడం కోసం పెట్రోల్ బంకులు , సోలార్ ప్లాంట్ లు మహిళలచే ఏర్పాటు చేపిస్తుంది, ఈ విధంగా అన్ని గ్రామాలలో మహిళలు సాధించిన ప్రగతి నీ వివరిస్తూ సంబరాలు చేసుకోవడం జరిగింది, ప్రతి గ్రామంలో ఆర్థికంగా ఎదిగిన మహిళను సత్కరించడం జరిగింది, అలాగే సంబరాలలో భాగంగా మహిళా అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న మా గ్రామీణ అభివృద్ధి శాఖా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సంఘం అధ్యక్షులు కార్యదర్శి కోశాధికారి సంఘ సభ్యులు, వివో ఏలు, సీసీలు, ఏపిఎం పాల్గొన్నారు

# పచ్చదనం అభివృద్ధికి చర్యలు

## మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా పట్టణంలో పచ్చదనం అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవము లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో,5,7 వ వార్డ్ లలో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే నేషనల్ హైవే,చర్చి సమీపంలో డి ఆర్ సి సి సెంటర్ వద్ద మొక్కలు నాటారు.అనంతరం కమిషనర్ మోహన్ మాట్లాడుతూ..ప్రజలందరూ ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలని,మొక్కలు మనకు ఆక్సిజన్ ఇస్తాయని ఇంటింటికి మొక్కల పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎనిమల్ బర్త్ అండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని,త్వరలో మెట్పల్లి పట్టణంలో గల వీధి కుక్కలను పట్టుకొని వచ్చి ఆపరేషన్ చేయడం జరుగుతుందని తెలిపినారు.ఈకార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్,ఎండి నిజాం,అశోక్, నరేష్,నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగిస్తున్న వారికి జరిమానా

మెట్ పల్లి,ప్రభాతవార్త:

పట్టణంలో ప్లాస్టిక్ వినియోగిస్తున్న పలు షాపుల యజమానులకు మున్సిపల్ కమిషనర్ మోహన్ ఆదేశాలతో బుధవారం జరిమానా విధించారు.అలాగే కిరాణా షాపులు,హోటళ్లపై దాడులు నిర్వహించి సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకుని రూ.2000/ లు జరిమానా విధించినట్లు,125 మైక్రాన్ల మందంగల సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని వాడినచో జరిమానా విధించబడునని కమిషనర్ మోహన్ తెలిపారు.ప్లాస్టిక్ కవర్స్ కాకుండా జ్యూట్ బ్యాగులు వాడాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని ఇకపై ప్రతిరోజూ దాడులు నిర్వహించి జరిమానా విధించబడునని,ప్లాస్టిక్ కవర్స్ వలన అది భూమిలోకి పోయి కరగక పర్యావరణానికి ముప్పు ఏర్పడుచున్నదని,ఫాస్ట్ ఫుడ్ సెంటర్,హోటల్ యజమానులు మరిగిన నూనె తిరిగి వేరే రోజు అదే వాడితే కఠిన చర్యలు తప్పవని లైసెన్స్ రద్దు చేసి భారీ జరిమానా విధిస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,ముజీబ్,ఎండి నిజాం,అశోక్,నరేష్, నర్సయ్య,మహిపాల్ ,ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయండి

## పార్టీ మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్

మల్లాపూర్ ప్రభాతవార్త:మల్లాపూర్ మండల కేంద్రంలో గురువారం రోజున బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయండి అని పార్టీ మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు మల్లాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన పత్రిక మిత్రుల సమావేశంలో మాట్లాడుతూ గురువారం జులై 10వ తేదీన ఉదయం 10 గంటలకు మల్లాపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం నిర్వహిస్తున్నందున ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ జిల్లా జడ్పీ చైర్మన్ దావ వసంత, ఎమ్మెల్సీ ఎల్ రమణ, పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ హాజరవుతున్నందున మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు వార్డ్ మెంబర్లు, పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, దేవ మల్లయ్య, టౌన్ అధ్యక్షులు లింగస్వామి గౌడ్, నాయకులు శరత్ గౌడ్, రామ్ రెడ్డి, యూత్ అధ్యక్షులు మేకల సతీష్, ఎదులాపురం శంకర్, కోడూరి బిక్షపతి, గొర్రె హనుమంతు, మాట్ల గంగాధర్, బద్దినపల్లి ప్రేమ్, నల్ల రాజేశ్వర్, లక్పతి, ఉయ్యాల లక్ష్మణ్, బిట్టు, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



# జువ్వాడి భవన్‌లో మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు

## -కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన జువ్వాడి నర్సింగరావు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



పట్టణంలో జువ్వాడి భవన్‌లో జువ్వడి నరసింగరావు ఆధ్వర్యంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమం శాఖ మంత్రి సీతక్క జన్మదిన వేడుకలను బుధవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో ఘనంగ నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ సీతక్క ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపు కోవాలని భగవంతుడు ఆమెకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుం టున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, పన్నాల మాధవరెడ్డి, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు నాయిని సురేష్ గౌడ్, మహమ్మద్ ముఖీమ్ బాజుల రాజ గోపాల్, మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పశు సంరక్షణకే పశువైద్య శిబిరం

## -మండల పశువైద్యాధికారి మనీషా

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



వర్షాకాలంలో పశు సంరక్షణకు పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ మనీషా పటేల్ అన్నారు.మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో పశువైద్య,పశుసంవర్ధక శాఖ,కోరుట్ల పశువైద్య కళాశాల వారి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఎం. శ్రీనివాస్,డాక్టర్ కె. సుష్మ, డాక్టర్ పి. విశాల్ కుమార్,డాక్టర్ ఆర్ సురేష్ లు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆవులు, గేదెలకు చూడి పరీక్షలు,గర్భకోశ వ్యాధి చికిత్సలు,అనారోగ్యం ఉన్న గొర్రెలు, మేకల్లో చికిత్స అందించడం జరిగింది.అలాగే పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగిందని మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్,ముత్యంపేట పశువైద్యాధికారి డాక్టర్ జి.అశోక్ తెలిపారు.పశువుల్లో వర్షాకాలంలో వచ్చే వ్యాధులు,నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి డాక్టర్ మనీషా వివరించారు. జరిగింది.ఈకార్యక్రమంలో పశువైద్య సహాయక సిబ్బంది రమణయ్య,రమాదేవి, అజయ్,ఆఫీస్ సబార్డినేట్ దిలీప్,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శ

కాటారం, జూలై 9, ప్రభాతవార్త

కాటారం మండలంలో పర్యటించి పలు కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ బుధవారం పరామర్శించారు... పరికిపల్లి గ్రామంలో అనారోగ్యం తో బాధపడుతున్న కుమ్మరి సారయ్యని, కాటారం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న మునపురి ఐలయ్యని, కాటారం గ్రామంలో అనారోగ్యం తో బాధపడుతున్న పాడి రాజబాపుని, అంకుషాపూర్ గ్రామంలో సోదారి మల్లయ్య అనారోగ్యంతో బాధపడు తుండగా, కొత్తపల్లి గ్రామంలో బొగిరి గంగు మల్లక్క మృతి చెందగా వారి కుటుంబ సభ్యులనీ పరామర్శించారు.పరామర్శలో బిఆర్ ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు, మాజీ ఎంపిటిసి తోట జనార్దన్, పంతకాని సడవలి,జక్కు శ్రవణ్, వంగల రాజేంద్రచారి , ముల్కలపల్లి శ్రీలక్ష్మి ్మ చౌదరి, ఉప్పు సంతోష్, తొంబర్ల రమణ , రాజకుమార్, అజిమీరా దేవనాయక్, బొగిరి శివాజీ, ఊడె దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

# పదోన్నతి పొందిన ప్రిన్సిపాల్‌కు సన్మానం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



ప్రభుత్వ జూనియర్ కళాశాల, మెట్‌పల్లిలో గత నాలుగు సంవత్సరాలుగా ప్రిన్సిపల్ గా బాధ్యతలు వహించిన రావులపల్లి వెంకటేశ్వర రావు ఇంటర్మీడియట్ బోర్డు డిప్యూటీ సెక్రటరీగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఉపన్యాసక బృందం పదోన్నతి పొందిన ప్రిన్సిపాల్ కు బుధవారం వీడ్కోలు సమావేశం ఏర్పరిచి శాలువలు కప్పి జ్ఞాపకాలు అందజేసి ఘనంగా సన్మానించారు. కళాశాలకు ఆయన చేసిన సేవలు మర్చిపోలేనివని ,ఆయన స్ఫూర్తితో భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించుటకు అన్ని విధాల కృషి చేస్తామని ఇన్చార్జి ప్రిన్సిపల్ గా బాధ్యతలు వహించిన చిలకమారి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సీనియర్ ఉపన్యాసాలు కొక్కుల గంగాధర్ ముఖ్యఅతిథిగా విచ్చేయగా కళాశాల ఉపన్యాసకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళ స్వశక్తి శక్తి సంఘాల సంబరాలు

మల్లాపూర్ ప్రభాత వార్త:



మల్లాపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ మహిళ స్వశక్తి సంఘం సంబరాలు నిర్వహించారు. మల్లాపూర్ మండల మహిళా సంఘాల అధ్యక్షురాలు తేజశ్రీ బుధవారం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ స్వశక్తి బస్సు సబ్సిడీ ,వడ్డీ లేని రుణం ,శ్రీనిధి ఇన్సూరెన్స్, ఎంటర్ప్రైజెస్ ,పర్టికుల పెంపకం ,పాల కేంద్రం, బేకరీలు అందజేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు తేజశ్రీ సీసీలు స్రవంతి సిఎలు కృష్ణవేణి, వసంత, ప్రవళిక ,రోజా ,జయ గ్రామ సంఘ సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

# కేయూ ఉద్యోగులకు ఈ ఆఫీస్‌మేనేజ్మెంట్‌లో శిక్షణ

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 9 ప్రభాతవార్త :

హైదరాబాద్‌లోని, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధికేంద్రంలో జులై 7, 8, 9 తేదీలలో నిర్వహించిన మూడు రోజుల ఈ-ఆఫీస్ మేనేజ్‌మెంట్ శిక్షణ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఆడిట్ విభాగానికి చెందిన సీనియర్ అసిస్టెంట్ ఎన్.కిరణ్‌కుమార్, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీకి చెందిన జూనియర్ అసిస్టెంట్ ఎం. రాజేష్, అడ్మినిస్ట్రేషన్ విభాగానికి చెందిన పి. బాలాజీ, ఖమ్మం విశ్వవిద్యాలయ పీజీ కాలేజీకి చెందిన జే. వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ శిక్షణలో నోటింగ్, డ్రాఫ్టింగ్, ఎంఎస్ వర్డ్ బేసిక్స్, ఈ-ఆఫీస్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన పొందారు. అలాగే, మూడు రోజుల శిక్షణా కాలంలో రోజువారి కార్యాలయ వ్యవహారాల్లో ప్రావీణ్యం, పని తీరులో మెరుగుదల వంటి అంశాలు నేర్చుకున్నారు.

# సిరిసిల్ల వార్త

## బీడీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

ముస్తాబాద్, ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లా ఉత్సవ మండల కేంద్రంలోని తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బి ఎల్ టి యు యూనియన్ జిల్లా అధ్యక్షులు ముద్రకొల ఆంజనేయులు ఆధ్వర్యంలో బీడీ కార్మికులు ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు, ఈ సి ఐ సౌకర్యం కార్మికులకు అందిచాలని అన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల సందర్భంగా బీడీ కార్మికులకు ఇచ్చి హమీ ప్రకారం, 2014, పిబ్రవరి, 28, కటాప్ తధిని తోలగించి ఎలాంటీ షరతులు లేకుండా ప్రతి ఒక్కరికి, 4016, రూ, ల జీవన భృతి ఇవ్వాలని అన్నారు, తదితర డిమాండ్ల సాదనక్తై సమ్మెలో పాల్గొన్నామని తెలిపారు, ఈ కార్యక్రమం లో ముద్రకొల ఆంజనేయులు



తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, నాయకులు బాల్ రెడ్డి, దేవరాజు, శ్రీనివాస్, ఆంజనేయులు, నాగభూషణం, ప్రకాష్, రమేష్, ఆంజనేయులు, విజయ, రజిత, యాదమ్మ, సంధ్య, లావణ్య, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ లో ఘనంగా 77 వ ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ముస్తాబాద్, ప్రభాతవార్త రాజన్న సిరిసిల్ల జిల్లా :

ముస్తాబాద్ మండల కేంద్రంలోని అఖిల భారత విద్యార్థి విభాగం ఏబీవీపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్ర నాయకులు ఫణి కిషోర్ మండల అధ్యక్షులు బండారి రాజేష్, నాయకులు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ విద్యార్థులను అసాధారణ విద్యార్థులగా మలచి సమాజంలోని అన్ని రంగాలలో ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే విద్యార్థి సంస్థ అని తెలిపారు విద్యార్థి తన కోసం, తాను కాక సమాజ హితం కోసం పనిచేయాలని సంకల్పాన్ని కల్పించే బృహత్తర యజ్ఞవాటిక. పుస్తకాలను చదువుతూ సమాజాన్ని చదివిపించే జ్ఞాన భాండాగారం. అని అన్నారు విద్యార్థులలో సామాజిక స్పృహను కలిగిస్తూ, దేశహితం కోసం పని చేసే విధంగా దేశభక్తిని రగిలించి, విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను



పెంపొందించే సామాజిక జాతీయ వాద విద్యార్థి సంస్థ అని అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తూ సమాజ హితం కోసం నాటి నుంచి నేటి వరకు అలుపెరగకుండా పోరాటం చేస్తున్న ఏకైక సంస్థ ఏబీవీపీ అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కన్వీనర్ బండారి రాజేష్, స్టేట్ ఎగ్జిక్యూట్ మెంబర్ బొలగం పనికిషోర్ ,మండల కాలే కన్వీనర్ గంప విష్ణు, ఎస్ ఎఫ్ డి కన్వీనర్ బట్టు రామ్ చరణ్, టౌన్ సెక్రెటరీ సిందే అరుణ్, పూర్వ పూర్వ కార్యకర్తలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీకి రాకుండా ప్రభుత్వంపై కేటీఆర్ బురద చల్లడం సిగ్గుచేటు

గంభీరావు పేట, ప్రభాతవార్త:

ప్రతిపక్ష హోదాలో అసెంబ్లీకి రాకుండా కేటీఆర్ ప్రభుత్వంపై బూడిద చల్లడం సిగ్గుచేటని కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి ఆరోపించారు. బుధవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రతిపక్ష పార్టీ నేతలు ప్రభుత్వంపై విమర్శలు చేయడం తప్ప ప్రభుత్వానికి సూచనలు సలహాలు ఇచ్చే పరిస్థితిలో లేదన్నారు. భారత రాజ్యాంగం సృష్టించిన రాష్ట్ర అసెంబ్లీను ప్రతిపక్ష పార్టీ నేతలు కించపరుస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీకి రాకుండా ప్రభుత్వంపై బిఆర్ ఎస్ నేతలు విషం చిమ్మడం సరికాదన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ 18 నెలలో మేనిఫెస్టోలోని పథకాలను దశలవారీగా అమలు చేస్తుందన్నారు. 10 ఏళ్ల బిఆర్ఎస్ అధికారంలో ఉండి నేతలు కోట్లు కూడా పెట్టుకుని రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలో నెట్టారని విమర్శించారు. రాష్ట్రంలోని ఆర్థిక లోటును



అధిగమిస్తూ సబండవర్ణాల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నారన్నారు. ప్రజా పాలనలో భాగంగా భారతదేశంలో ఏక్కడ లేని విధంగా అర్హులైన వారందరికీ సన్న బియ్యంను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రకారం ఎకరాకు రూ. 12 వేల రైతు భరోసా వానాకాలం సాగు సమయాన అందించాలని తెలిపారు.. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, ప్రధాన కార్యదర్శి మూల రామచంద్ర రెడ్డి లతోపాటు మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రైతు బజార్ ను వినియోగించుకోవాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణంలోని బతుకమ్మ ఘాట్ రైతు బజార్ ను కూరగాయలు, మాంసం, చేపల విక్రయదారులు వినియోగించు కోవాలని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కూరగాయల వ్యాపారులను బతుకమ్మ ఘాట్ రైతు బజార్ లోకి తరలించేందుకు అవసరమైన షెడ్ల నిర్మాణం చేస్తున్నామని, అదేవిధంగా ఈ రైతు బజార్ లోకి మటన్ షాపులు, మాంసం షాప్ లు, చేపల విక్రయం షాపులు సైతం తరలించాలని, ఎవరు కూడా రోడ్డు పక్కన అమ్మకూడదని అన్నారు. బతుకమ్మ ఘాట్ రైతు బజార్ ను జిల్లాలోని వినియోగదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి వాడుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి సంబరాలు

గంభీరావు పేట, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం గంభీరావుపేట మండలంలోని 21 గ్రామాలలోని 44 గ్రామ సంఘాలలో బుధవారము ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ప్రభుత్వం అన్ని రంగాలలో మహిళలకు పెద్ద పీట వేస్తు మహిళా అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని మహిళా సంఘ సభ్యులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. మహిళా సంఘాల ద్వారా అమలవుతున్న పలు సంక్షేమ పథకాలను వివరించారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలను ప్రత్యక్షంగా ప్రదర్శించారు. కార్యక్రమంలో ఏపిఎం సుదర్శన్ లతోపాటు మహిళా సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లి పై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పై మాజీ ఎమ్మెల్యే రసమయి అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రసమయి బాలకిషన్ కు వ్యతి రేఖంగా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బీ. ఆర్. ఎస్ ప్రభుత్వంలో రోడ్ పనులు మొదలు కాకముందే కమిషన్ లు తీసుకున్నది మీరు కాదా అని ప్రశ్నించారు. కవ్వంపల్లి మీద మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రమణా రెడ్డి, రాజేందర్ రెడ్డి, మామిడి రాజు, మామిడి నరేష్, మండల మార్కెట్ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, సీనియర్ నాయకులు గొడుగు నర్సయ్య, నవీన్ రెడ్డి, ఎలుక స్వామి, కూనబోయిన బాలరాజు, ఒగ్గు రమేష్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రోజు సంతోష్, శ్రీనివాస్, అనిల్, విజయ్, యువజన కాంగ్రెస్ నాయకులు నిఖిల్, శివరాం, నాగరాజు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

ఇల్లంతకుంటప్రభాత వార్త:

ఆటలకు ప్రధాన్యత ఇవ్వాలని స్థానిక ఎస్ ఐ అశోక్ పేర్కొన్నారు. ఇల్లంతకుంట మండలం లోని రహీంఖాన్ పేట గ్రామ ఆదర్శ పాఠశాలలో క్రీడాకారులకు గ్రామానికి గడ్డమీది శ్రీనివాస్ బుధవారం క్రీడా దుస్తులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పిల్లలకు క్రీడాలతో మానసిక ఉల్లాసం తో పాటు మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగాధర్, వైస్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ , మామిడి శ్రీనివాస్, ఉపాధ్యాయులు ,గుండా పర్శరాం, బొల్లం రవి, నాగుల సాయి ప్రసాద్, గుడిసె శేఖర్, జెట్టి అజయ్ ,గుడిసె అభి, పల్లె వంశీ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రమ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రామ డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ కార్మిక సంఘాలు లేకుండా, కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ పద్ధతులలో ఉద్యోగాలను నియమిస్తూ పని ఉడికం చేయిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, కోడం రమణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, గొట్టే రుక్మిణి, విమల, చంద్రకళ, సోమిశెట్టి దశరథం, పంతం రవి, శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదకర మూల మలుపులో ఏ టి ఎం ఏర్పాటు

వీర్నపల్లి ప్రభాత వార్త:

మండల కేంద్రంలో ప్రమాదకర మూల మలు పు వద్ద ఎ టి ఎం సెంటర్ ఏర్పాటు చేస్తున్నారని స్థానిక ప్రజలు మాట్లాడు కుంటున్నారు, ఇదిలా ఉంటే కొంత మంది గ్రామస్తులు రోడ్ వేడెల్పులో భాగంగా మార్కింగ్ చేసిన గోడను కూల్చివేయకుండా ఏధావిధిగా ఉంచి ఎ టి ఎం సెంటర్ ఏర్పాటు ఎలా చేస్తారని, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎలా అనుమతి ఇచ్చారని ప్రజలు చోద్యం చూస్తున్నారు ప్రస్తుతం ఉన్న మెట్లు కూడా రోడ్డుపై ఉన్నాయని ఎ టి ఎం సెంటర్ వద్ద కస్టమర్లు వాహనాలకు పార్కింగ్ లేదని నడి రోడ్డుపై క్యూ లైన్లో ఎలా నిలబడుతారని రోడ్డు వేడెల్పు కొరకు మార్కింగ్ చేసిన ప్రకారం ముందు గోడను కూల్చక ఎ టి ఎం ఏర్పాటు చేసుకోవాలాని ప్రజలు అంటున్నారు



# ఆధార్ బయోమెట్రిక్ తప్పనిసరిగా అప్ డేట్ చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్**

**-అదనంగా సి.ఎస్.సి సెంటర్ల ఏర్పాటు**

**-నోటిఫికేషన్ జారీ చేయాలి**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరూ తమ ఆధార్ కార్డ్‌లో వివరాలు, బయోమెట్రిక్ అప్ డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ సంతృప్త పద్దతిలో పౌరులందరికీ తప్పనిసరిగా ఆధార్ కార్డు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే ప్రసవాల వివరాలు ఈ బర్త్ పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి 10 వేల జనాభాకు ఒక సి.ఎస్.సి సెంటర్ ఏర్పాటు చేయాలని, 7 రోజుల సమయంలో అదనంగా మరో 36 సి.ఎస్.సి సెంటర్ల ఏర్పాటు నోటిఫికేషన్ జారీ చేయాలని, ప్రస్తుతం ఉన్న కొన్ని సెంటర్లు మార్చాలని అన్నారు. జిల్లాలో 5 నుంచి 15 సంవత్సరాల లోపు గల 27 వేల పైగా ఉన్న జనాభా కు తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆధార్ బయోమెట్రిక్ అప్ డేషన్ కోసం ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్ , కాలేజీలలో ప్రత్యేక అవగాహన క్యాంపులను ప్రతి 6 నెలలకు ఒకసారి ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా సంక్షేమ అధికారి 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు పిల్లలకు ఆధార్ కార్డు అందేలా చూడాలని అన్నారు. 18 సంవత్సరాలు



దాటిన వారి ఆదార్ నమోదుకు సంబంధించి తహసిల్దార్ లాగిన్ లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. మండల కేంద్రాలలో ఆధార్ కార్డు వివరాల అప్ డేట్ చేసేందుకు ప్రత్యేక క్యాంపుల ఏర్పాటు ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. జిల్లాలో మీ సేవా కేంద్రాల్లో ఆధార్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోస్టల్ కార్యాలయం నుంచి ఎన్ని ఆధార్ కార్డు తప్పుడు అడ్రెస్‌ల కారణంగా వెనక్కి వచ్చాయో వివరాలు అందించాలని అన్నారు. జిల్లాలోని వివిధ అనాధ శరణాలయాల్లో పెరుగుతున్న వారికి ఆధార్ ఎన్ రొల్మెంట్లో వచ్చే సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో యూ.ఐ.డి.ఏ.ఐ ప్రాజెక్టు మేనేజర్ నరేష్ చంద్ర,జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ ్మ రాజం,జిల్లా విద్యాశాఖ అధికారి వినోద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రజిత, ఈ.డి.ఎం. శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలే జీవకోటికి ప్రాణాధారం

**-ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పరిరక్షించే బాధ్యత తీసుకోవాలి**

**-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

గంగాధర,ప్రభాత వార్త:



జీవకోటికి మొక్కలే ప్రాణాధారమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షి ంచే బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. బుధవారం గంగాధర మండల కేంద్రంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే స్థానిక నాయకులు అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వన మహోత్సవంలో ప్రజలను భాగస్వాములను చేసి గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి,మండలాధ్యక్షుడు పురమల్ల మనోహర్, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్ , తోట సంధ్య కరుణాకర్, ఎంపీడీవో రామ్, బుర్గ గంగన్న,సత్తు కనుకయ్య, గుజ్జుల బాపురెడ్డి, అట్ల శేఖర్ రెడ్డి, కంకణాల రాజగోపాల్ రెడ్డి, గునుకొండ బాబు, పడిత పల్లికిషన్,పడాల రాజన్న ,దోర్నాల శ్రీనివాసరెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రుద్ర మల్లేశం దీకొండ మధు, గరిగంటి కరుణాకర్, తాళ్ల శ్రీనివాస్, గంగాధర సుదర్శన్, నాగేందర్ రెడ్డి, ఆముదాల రోహిత్ రెడ్డి, ప్రభాకర్, ఆనంద్,దోమకొండ మహేష్,నగేష్, ప్రభాకర్, శ్రీనివాస్, కోలాపురం లక్ష ్మణ్, కుమారస్వామి, దాతు అంజి, మంత్రి మహేందర్, పానుగంటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మామిడి తోటల పునరుద్ధరణ పథకం సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా ఉద్యానవనం అధికారి కమలాకర్ రెడ్డి**

మానకొండూర్, ప్రభాతవార్త:

ముదురు మామిడి తోటల పునరుద్ధరణ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యానవనం అధికారి కమలాకర్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని వెల్ది గ్రామంలో గడమల్ల ధర్మేం దర్, గడమల్ల నరేష్ మామిడి తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ దిగుబడి రాని ముదురు మామిడి తోటలను మరల యవ్వనంగా మార్చుకోవడానికి ప్రభుత్వం ఎకరానికి 9600 రూపాయలను రాయితీని కల్పిస్తూ అందిం చడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యానవనం అధికారి రవళి, రైతులు పాల్గొన్నారు.



## హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కు సన్మానం

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో వంద రోజుల పాటు అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య ను బుధవారం ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణానికి ఎందరో మున్సిపల్ కమిషనర్ లు వచ్చారు కానీ హుజురాబాద్ మున్సిపాలిటి అందమైన పట్టణంగా తయారు చేయడానికి ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అభినందనీయుడని అన్నారు. కమిషనర్ పట్టణ అభివృద్ధి కోసం చేస్తున్న కృషి మిగతా ఉద్యోగులకు ఆదర్శప్రాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్టీసి ఉద్యోగుల సంఘం నాయకులు మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, గోస్కుల ముత్యం రాజు, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ అభివృద్ధికి అహర్నిషలు కృషి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- రూ.54లక్షలతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ప్రభుత్వ విప్**

వేములవాడ, ప్రభాతవార్త:





వేములవాడ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం వేములవాడ పట్టణంలోని 19, 20, 21, 22 వార్డుల్లో రూ.54లక్షలతో సైడ్ డ్రైన్, సిసి రోడ్లు, సిసి కల్వర్టుల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజలకు కనీస మౌళిక వసతులు కల్పించడం లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేసు ందని తెలిపారు. గుడి చెరువులో, మూల వాగులో మురికి నీరు కలవకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రెడు సార్లు రాజన్న దేవస్థాన చైర్మన్‌గా పని చేసి, రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ చేయడం తన పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలనలో రాష్ట్రంతోపాటు వేములవాడ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి విషయంలో ఎవరూ ఎలాంటి సలహాలు, సూచనలు ఇచ్చిన తీసుకొని ముందుకు పోతున్నామని అన్నారు. ఎన్నికలప్పుడు రాజకీయాల చేస్తాం కానీ అభివృద్ధి విషయంలో కాదని అన్నారు. అనంతరం పట్టణంలోని సుభాష్ నగర్‌లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వ విప్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేరుతుందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఏ ఎన్నిక వచ్చిన మీ మద్ధతు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అందజేయాలని కోరారు.

## ప్రతిపక్ష ఒత్తిడి వల్లే ఉద్యోగాలపై కేంద్రం నిర్ణయం

**పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

పెద్దపల్లి-ప్రభాతవార్త:



పదేళ్ల తర్వాత కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి ఉద్యోగాల నియామక అవసరం గుర్తొచ్చిందని, తాజాగా ప్రారంభించిన ఎంప్లాయ్ మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్(ఈఎల్ఐ) పథకం కూడా ప్రతిపక్షాల ఒత్తిడి వల్లే తీసుకురావాల్సి వచ్చిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు. పార్లమెంటు బడ్జెట్ చర్చల్లో ఈ విధానాన్ని ప్రతిపాదించానని, ఇప్పుడు కేంద్రం అదే పథకాన్ని తీసుకురావడాన్ని స్వాగతిస్తున్నానన్నారు. ఇది చాలా ఆలస్యంగా తీసుకున్న నిర్ణయమని ఎంపీ వంశీకృష్ణ పేర్కొన్నారు. ఇప్పుడు దేశంలో ఉద్యోగ రేటు 45 ఏళ్లలో అత్యధిక స్థాయికి చేరిందని, కోవిడ్ సమయంలో కోట్లాది మంది తమ ఉపాధిని కోల్పోయిన సమయంలో కేంద్రం మోనం వహించిందని విమర్శించారు. ఈఎల్ఐ పథకం విజయవంతం కావాలంటే నకిలీ గణాంకాలు కాదు, నిజమైన ఉద్యోగావకాశాలు కలగాలన్నారు. ఎంఎస్ఎంఈలు, చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. పూర్తి పారదర్శకత, బాధ్యత ఉండాలని, మన దేశానికి గ్లాసీ గణాంకాలు అవసరం కాకుండా ఉద్యోగాలు కావాలని ఎంపీ స్పష్టం చేశారు. ప్రజల ప్రయోజనాలే ముఖ్యం అనే ఆర్థిక తత్వం రావాలని, ఇదే నా పోరాట దిశ అని చెప్పారు.కేంద్రం ఇప్పుడు విన్నందుకు ఆనందంగా ఉంది కానీ, ప్రతిసారీ కదలడానికి పదేళ్ళ, ప్రతిపక్ష ఒత్తిడి అవసరం అవ్వకూడదు అంటూ బీజేపీకి సందేశం ఇచ్చారు.

# అల్ఫోర్స్‌లో ప్రమాణ స్వీకారోత్సవం

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



విద్యార్థులకు నాయకత్వపు లక్షణాలు చాలా అవసరమని వాటి ద్వారా విద్యార్థుల్లో నూతన ఉత్సాహం కలుగుతుందని, చదువులో రాణించి నందుకు అవకాశం ఉంటుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి కెప్టెన్స్, వైస్ కెప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు.. విద్యార్థులకు సామాజిక స్పృహ ఉండాలని ముఖ్యంగా విషయాల పట్ల పరిపూర్ణ అవగాహన పెంచుకోవాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు అనేక అంశాల గురించి చక్కటి అవగాహన పెంపొందిం చుకోవాలని, దీంతో వారికి ఉపాధి అవకాశాలు చాలా ఉంటాయని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యా ర్థులకు విద్యతో పాటు పలు సామాజిక కార్యక్రమాల గురించి చక్కటి అవగాహన కల్పిస్తున్నామని అందులో భాగంగానే ప్రతి సంవత్సరం లాగే ఈ విద్యా సంవత్సరం కూడా పాఠశాలలోని లక్ష్య తేజస్ శరస్ ధ్రువ విభాగాలకు నిర్వహించినటువంటి కెప్టెన్స్, వైస్ కెప్టెన్స్ ఎన్నికలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రమాణ స్వీకారోత్సవాన్ని చాలా గొప్పగా స్ఫూర్తిదాయకంగా నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నికైన విద్యార్థులకు బ్యాడ్జిలను ప్రధానం చేసి, పుష్పగుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు ఆయన తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారమితలో నమూనా ఎన్నికల కార్యక్రమం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ మంకమ్మ తోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, నాయకులను ఎన్నుకోవడానికి ఎన్నికలను బుధవారం నిర్వహించారు. అందులో భాగంగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్, క్రీడా రంగానికి, క్రమశిక్షణ రంగానికి, సాంస్కృతిక రంగానికి లీడర్లను బ్యాలెట్ విధానంలో ఓటుహక్కును వినియోగించుకొని ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమలో విద్యార్థులే బూత్ అధికారులుగా, ఎలక్షన్ అధికారులుగా ప్రిసైడింగ్ అధికారిగా విద్యార్థులు విధులను నిర్వహించడం జరిగింది. పాఠ్యపుస్తకాలలో ఉన్న ప్రజాస్వామ్య విధానంలో ఓటు వేసే పద్ధతిని ప్రత్యక్షంగా విద్యార్థులు తెలుసుకున్నారు. విద్యార్థులందరూ ఆసక్తిగా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ అనుకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ఓటు హక్కు వినియోగించుకుని, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఓటుకు ఉన్న పాధాన్యత ను, విలువను తెలుపుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని భవిష్యత్తు అని అనుకర్ రావు అన్నారు. విద్యార్థులే రాష్ట్ర, దేశ రాజకీయాలలో కీలక బాధ్యతలు నిర్వహించినా ఆశ్చర్య పోనవసరం లేదన్నారు. విద్యార్థుల నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించే దిశగా, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే



దిశగా ఎన్నికలు నిర్వహించబడ్డాయన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయులను, విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, టి.యస్.వి.రమణ, వినోద్ రావు, హన్మంతరావు, సీనియర్ ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్, ప్రధానోపాధ్యాయుడు బాలాజి, కవిత సమన్వయ కర్తలు శ్రీనాథ్, మాళవిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాల్ని మార్చకుంటే బిజెపి ప్రభుత్వాన్ని మార్చేస్తాం..

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సంపత్

మానకొండూర్, ప్రభాతవార్త:




కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల్ని మార్చుకోకుంటే బీజేపీ ప్రభుత్వాన్ని మార్చేస్తామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాసహాయ కార్యదర్శి సుంకరి సంపత్ హెచ్చరించారు. బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మానకొండూర్ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా నుండి తూర్పు దర్వాజా, పల్లె మీద బస్టాండ్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సంపత్ మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల శ్రమ దోపిడీ చేసి బడా పెట్టుబడు దారుల బొజ్జలు నింపుతుం దన్నారు. పోరాడి సాధిం చుకున్న 44 కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి పెట్టుబడుదారులు కార్మి కులను మరింత దోచుకునే విధంగా చేసిందన్నారు. ఎనిమిది గంటల పని విధానాన్ని మార్చి 10 గంటలు పని చేయాలని నిబంధన, తీసుకువస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేట్ పరం చేసి ప్రజాధనానంత కార్పొరేట్ శక్తులకు బిజెపి ప్రభుత్వం అప్పజెప్పిందన్నారు. అదాని అంబానీ లాంటి పెట్టుబడుదారులకు వేల కోట్ల రూపాయల అప్పుడు రద్దు చేస్తున్నారు, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయమంటే ప్రభుత్వానికి చేతులు రావడం లేదన్నారు. స్కీం వర్కర్లను కనీస వేతనం ఇవ్వకుండా శ్రమదోపిడి గురి చేస్తున్నారు, ప్రజల కడుతున్న పన్నుల ద్వారా ప్రభుత్వ ఆదాయం సమకూర్చితే ఆ డబ్బునంత బడా కార్పొరేట్ సంస్థల యొక్క బొజ్జల నింపుతున్నారు. రైతులు కు కనీస మద్దతు ధర ఇవ్వకుండా , వ్యవసాయ రంగంలో సంక్షోభం లోకి నెట్టి ,కోర్పొరేట్ ప్రజాధనాన్ని అప్పజెప్పి తున్నారు. ఉపాధి కార్మిక చట్టాలను నీరుగారుస్తూ గత పది సంవత్సరాలుగా నిధులు తగ్గిస్తున్నారని జాబు కార్డులో ఉన్న వారికి కూడా పని చూపడం లేదని ఆరోపించారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాలను బిజెపి విరమించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలందరినీ ఐక్యం చేసి ఈ ప్రభుత్వాన్ని మారుస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బండ రాజిరెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్ రెడ్డి హమాలీ సంఘం అధ్యక్షులు చౌదరి సంపత్, రైస్ మిల్లు ఆపరేటర్స్ యూనియన్ కార్యదర్శి గట్టు సతీష్, ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు శోభ, మండల కార్మిక నాయకులు గంగారం, మద్రి పోచయ్య, శ్రీనివాస్, దండు నరసయ్య, జల్లి రాజయ్య, వెంకటేష్, రమేష్, చంద్రమోళి, ఆరెల్లి లక్ష్మి, కనకం కవిత, రోజా తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## జగ్జీవన్ రామ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సుడా ఛైర్మన్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



నగరంలోని వ్యవసాయ మార్కెట్ రోడ్డులో బాబు జగ్జీవన్ రామ్ భవనానికి సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సుడా నిధులు 15 లక్షలు కేటాయించామని గత ప్రభుత్వంలో పనులు మొదలు పెట్టినప్పటికీ అసంపూర్తిగా ఉండడం జరిగిందని జగ్జీవన్ రామ్ కమిటి సభ్యుల కోరిక మేరకు టెండర్ ప్రక్రియ జరిపి పనులు బుధవారం చేపట్టామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి శంకరయ్య, వెన్న రాజామల్లయ్య, గొర్రె రాజయ్య, దండు అంజయ్య, బండారి వేణు గోపాల్, సంపతీ అశోక్, గాజుల రాజ్ కోటి, వద్లూరి లక్ష్మణ్, కాంపెల్లి కీర్తి కుమార్, దీకొండ షేకర్, కల్వాలా రాంచంద్రం, జీడీ రమేష్, గాలి అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కమాండ్ కంట్రోల్ రూమ్ పనులను పర్యవేక్షించిన కలెక్టర్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:





కరీంనగర్ తీగల వంతెన సమీపంలో స్మార్ట్ సిటీ పనుల్లో భాగంగా నిర్మిస్తున్న కమాండ్ కంట్రోల్ రూమ్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి బుధవారం పరిశీలించారు. 16.5 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రారంభమైన ఈ నిర్మాణ పనులు 90 శాతం మేర పూర్తయ్యాయి. పనులను పర్యవేక్షి ంచిన కలెక్టర్ మిగతా పనులను త్వరిత గతిన పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. భవనంలో అన్ని వసతులు, అధునాతన సౌకర్యాలు సమకూర్చాలని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఈ కమాండ్ కంట్రోల్ రూమ్ మున్సిపల్ కార్యాలయంలోని చివరి అంతస్తులో నిర్వహిస్తున్నారు. నగరవ్యాప్తంగా ఉన్న సుమారు 350 సీసీ కెమెరాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ ఇక్కడినుండే పర్యవేక్షి స్తున్నారు. మున్సిపల్, పోలీస్ అధికారులు సమన్వయంతో కంట్రోల్ రూమ్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మహేశ్వర్, మున్సిపల్ డివిజనల్ ఇంజనీర్లు లచ్చిరెడ్డి, అయూబ్ ఖాన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యాదగిరి పాల్గొన్నారు.

# హుజురాబాద్ డివిజన్‌లో..కార్మికుల సమ్మె విజయవంతం

**లేబర్ కోర్డులను వెంటనే రద్దు చేయాలి..**

**జిల్లా అధ్యక్షుడు జనార్ధన్..**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ప్రభుత్వ రంగ సంస్థల మనుగడను కాపాడేందుకు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా బుధవారం నిర్వహించిన 10 కార్మిక సంఘాల ఒకరోజు సమ్మె కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్ పరిధిలో విజయవంత మైంది. ఈ సమ్మెలో కార్మిక, కర్షక, పెన్షనర్లు హుజురాబాద్ కెడిసిసి బ్యాంకు ఎదుట బ్యాంకు ఉద్యోగులు ధర్నా చేపట్టగా, జీవిత భీమా కార్యలయం (ఎల్ఐసి) ఎదుట ఎల్ఐసి ఉద్యోగులు, విద్యుత్ శాఖ కార్యాలయం ముందు ఆ శాఖ ఉద్యోగులు, సిఐటియు, సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా సమ్మె నిర్వహించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. హుజురాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా టాప్రా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, ప్లాట్ ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఇతర కార్మిక అసోసియేషన్ ఫెడరేషన్స్ పిలుపుమేరకు కార్మికులు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొన్నారు. సిఐటియు జిల్లా జాయింట్ సెక్రటరీ కొప్పుల శంకర్, జిల్లా నాయకులు కదిరె రమేష్, భారీగా ర్యాలీ నిర్వహించి, మున్సిపల్ పార్క్‌లో బహిరంగ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్మిక సంఘం జిల్లా నాయకులు జనార్ధన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, కార్మిక, పెన్షనర్ల హక్కులకు భంగం కల్గించే నాలుగు లేబర్ కోర్డులను వెంటనే రద్దు చేయాలని జనార్ధన్ డిమాండ్ చేసారు. కార్మికులకు కనీస వేతనంగా 26,000 రూపాయలు చెల్లించాలని



అదే విధంగా ఈపిఎఫ్ పెన్షనర్లకు 13వేల కనీస పెన్షన్ చెల్లించాలని ఎన్‌పిఎస్, సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు పర్చాలని కార్మిక సంఘం నాయకులు జనార్ధన్, తడికమల్ల శేఖర్‌లు డిమాండ్ చేసారు. రైతాంగం పండించే వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ప్రకటించి, ఆకాశనంటుతున్న నిత్యవసర సరుకుల ధరలను నియంత్రించాలని వారు డిమాండ్ చేసారు.

ఆల్ ఇండియా ఇన్స్‌రెన్స్ అసోసియేషన్ పిలుపుమేరకు అధిక సంఖ్యలో వచ్చిన ఎల్ఐసి ఉద్యోగ సంఘం నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని, వారు తీవ్రంగా దుయ్యబట్టారు. ఇన్స్‌రెన్సు రంగంలో వందశాతం పెట్టుబడులు ఉపసంహరించు కోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు యండి అజ్జు, తాడూరి లత, హమాలీ సంఘం నాయకులు చంద్రయ్య, శ్రావణ్‌కుమార్, ఇన్స్‌రెన్స్ కార్పోరేషన్ యూనియన్ నాయకులు ఆకుల చందర్, శ్రీనివాస్, అంజలి, కుమారస్వామి పాల్గొనగా, హుజురాబాద్ సహాకార సంఘం ఎదుట ఉద్యోగులు ఎడవెల్లి విజయనాథ్‌రెడ్డిలతో పాటు



పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

**జమ్మికుంటలో దద్దరల్లిన కార్మికుల సార్వత్రిక సమ్మె..**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తు, శ్రమదోపిడికి పాల్పడు తున్నారని, కష్టానికి తగ్గ ఫలితం వేతనంలో వ్యత్యాసాలు చూపుతున్నారని, దేశ వ్యాప్తంగా 10 కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు జమ్మికుంట పట్టణంలో మున్సిపల్ కార్మికులు, హామాలీ కార్మికులు పలు ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులు భారీ ఎత్తున తరలివచ్చి, సంఘం నాయకులు దోడ్డె సంజీవ్ కొమల్ల రవి ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆ తర్వాత వందలాది మంది కార్మికులు డప్పు చప్పల్లతో నృత్యాలు చేస్తూ, పట్టణ పురవీదుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో సంఘం నాయకులు సంజీవ్, రవిలు మాట్లాడుతూ కార్మికుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం ముందు 13డిమాండ్లు పెట్టారు. కార్మికుల న్యాయమైన కోర్కెలు పరిష్కరించకపోతే రానున్న ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోతె రమేష్, దూడపాక నరేందర్‌లతో పాటు వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు.




## తహశీల్దార్ ను సన్మానించిన దేవస్థానం చైర్మన్ రామారావు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



ఇల్లందకుంట మండల తహశీల్దార్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దాసరి రాజమౌళిని ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారం చేసి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్, దేవస్థానం ధర్మకర్త గొడిశాల పరమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఉప్పల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**-- సిఐటియు మండల కన్వీనర్**

**వీణవంక, ప్రభాత వార్త:** కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకవచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు పరచాలని సిఐటియు మండల కన్వీనర్ పిల్లి రవి యాదవ్ డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం వీణవంక మండల కేంద్రములో సిఐటియు మండల కన్వీనర్ పిల్లి రవి యాదవ్ ఆధ్వర్యములో కార్మికులు వీణవంక బస్ స్టాండ్ నుండి బ్యాంకు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కన్వీనర్ మాట్లాడుతూ 29 పాత చట్టాలను యధావిధంగా కొనసాగించాలని, రోజుకు 8 గంటల పని సమయంగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ధోరణి కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూరే విధంగా ఉందని అన్నారు. కొత్త చట్టాలను రద్దు చేసి, పాత చట్టాలను కొనసాగించినట్లయితే రానున్న




రోజుల్లో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో పంచాయితీల జిల్లా కమిటీ సభ్యుడు కండె సదయ్య, కో కన్వీనర్ డి. వెంకటేష్, తడిగొప్పుల రాజయ్య, హమాలీ కార్మికులు మంత్రి రవి, నకీర్త ఓదెలు, యార రమేష్, బండి ఐలయ్య, భవన నిర్మాణ నాయకులు సుధాకర్, సమ్మయ్య, ఆశీర్వాదంతో పాటు 60 మంది పాల్గొన్నారు.

## పిహెచ్‌డి అవార్డు గ్రహీత... అధ్యాపకురాలుకు ఘన సన్మానం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల వాస్తవ్యురాలు వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణిత అధ్యాకురాలుగా పనిచేస్తూ పిహెచ్‌డి పూర్తి చేసిన డాక్టర్ పులాల సుమలత ఇటీవల జరిగిన కాకతీయ యూనివర్సిటీ 23 వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా పట్టా ప్రధానం గావించబడింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ కె. రాజిరెడ్డి ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాబోయే కాలంలో సుమలత ఉన్నత హోదాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మిగత అధ్యాపకులు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు ఎన్. రామ్ మోహన్, అధ్యాపకులు భాస్కర్, శోభన్ బాబు, రవీందర్, కరుణ, కత్తెరశాల, స్వప్న, జైపాల్ రెడ్డి, శైలజ, కల్పన తో పాటు బోధనేతర సిబ్బంది జమీల్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవం



**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** బుధవారం హుజురాబాద్ పట్టణంలో ఏబివిపి ఆధ్వర్యంలో 77 వ జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో కళాశాలల, పాఠశాలల విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోస్కుల అజయ్ మాట్లాడుతూ రేపటి భారతావనిని మార్చే విద్యార్థులు దేశభక్తి జాతీయవాద భావనలు అలవర్చుకోవాలని, విద్యార్థి శక్తి దేశానికి అవసరమని అన్నారు. విద్యారంగ సమస్యలపై అనుక్షణం పోరాటం చేస్తూ వారి ప్రయోజనాలకు బాసటగా ఉందని అన్నారు. మాతృ భూమికి సేవ చేయడం విద్యార్థులుగా మన అందరి కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి వరికోలు రాజు, పెరుగు అభిలాష్, నగర ఉపాధ్యక్షులు ఎనగంటి కిరణ్, బొరగాల గౌతమ్, బొరగాల సిద్ధార్థ, దాట్ల అక్షయ్, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలారాస్తున్న రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వం

కమలాపూర్, ప్రభాత వార్త:

అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తెచ్చి కార్మికుల హక్కులను కాల రాస్తుందని ఏఐటియుసి జిల్లా నాయకులు జక్కు రాజు గౌడ్ కార్మికులు ఆరోపించారు. కమలాపూర్ హెచ్‌పిసిఎల్ గ్యాస్ ప్లాంట్ ఎదురుగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అన్ని యూనియన్లు ఏకమై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా హెచ్పిసిఎల్ ప్లాంట్ ఎదుట కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులు సాధించేంతవరకు పోరాటం నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నకీర్త ఓదెలు, యూనియన్ నాయకులు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్న లేబర్ కోడ్లను రద్దు చేయాలి

చిట్యాల, జులై 9, ప్రభాతవార్త

కార్పొరేట్ శక్తులకు అమ్మకాస్తూ కార్మిక వర్ గం సాధించిన చట్టాలను పక్కలను కాలు రాస్తూ 6 కోట్లు బిల్లులుగా మార్చిన చట్టాలను రద్దు చేయాలని పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. అమ్మాయిలు భాగ ంగా నిర్వహించిన బైక్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వరికల గోపాల్, నాగిళ్ల యాదయ్య, బర్రె సంజీవ, బొబ్బిలి లక్ష్మారెడ్డి, చల్లా వెంకటయ్య, గాదే శ్రీహరి, పాల రమేష్, పురం రాంబాబు తదితరులున్నారు.




# ఖనిలో సమ్మె సక్సెస్

## విధులకు హాజరు కాని ఉద్యోగులు
## జోరుగా కార్మిక సంఘాల నిరసనలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలో సమ్మె సక్సెస్ అయ్యింది. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తుందని దేశ వ్యాప్త సమ్మెకు జాతీయ సంఘాలు పిలుపునిచ్చారు. దీంతో కార్మిక సంఘాలు సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సిఎల్‌కు సమ్మె నోటీసులు ఇచ్చి పాల్గొన్నారు. ఉద్యోగులు కూడా విధులకు దూరంగా ఉండి కేంద్రం విధానాలను వ్యతిరేకించారు. దేశ వ్యాప్త సమ్మె సందర్భంగా సింగరేణి గనులపై కార్మిక సంఘాల నాయకులు నిరసనలు తెలిపారు. ప్రధానంగా గనులపై సమ్మె ప్రభావాన్ని జెఎసి కార్మిక సంఘాల నాయకులు పరిశీలించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వాసిరెడ్డి సీతారామయ్య, తుమ్మల రాజారెడ్డి, మిర్యాల రాజిరెడ్డి, ధర్మపురి, కట్ట విశ్వనాథం ఉన్నారు. 2వ గని వద్ద సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ నిరసనలో నాయకులు ఐ.కృష్ణ, రామచందర్, జి.రాములు, పోగుల శేఖర్, ఏడుకొండలు ఈ.నరేష్, మాతంగి రాయమల్లు, ఈదునూరి రామకృష్ణ, దామోదర్ రెడ్డి, రాయపోషం, ఎం.రామస్వామి, ఎస్.ప్రసాద్, కిరణ్, చింతల శేఖర్, ఎం.దుర్గయ్య, రవికుమార్, ప్రభాకర్, రాజనర్సు, సుందిళ్ళ స్వామి, కొండ శ్రీనివాస్, కొమరయ్య తదితరులున్నారు. దేశ వ్యాప్త సమ్మె సందర్భంగా ఐఎన్‌టియుసి అనుబంధ ఎన్టీపీసీ మజ్దూర్ యూనియన్, సిఐటియు



అనుబంధ ఎన్టీపీసీ యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఎన్టీపీసీ ఉద్యోగులకు నల్లబ్యాడ్జీలు ధరింపజేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెపల్లి రాజేశ్వర్, ఈదునూరి భూమయ్య, ఈ.రాజేశ్వర్, ఆర్.కుమార్, జి.బిక్షపతి తదితరులున్నారు. ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మిక సంఘాల యునైటెడ్ ఫోరం ఆధ్వర్యంలో ఎన్టీపీసీ ప్లాంట్ గేట్ 2 వద్ద కాంట్రాక్టు కార్మికులు మొదటి షిఫ్ట్‌లో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలియజేస్తూ, సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూమల్ల చందర్, నాంసాని శంకర్, చిలుక శంకర్, ఈ.భూమయ్య, ఆర్.రాజమల్లయ్య, గీట్ల లక్ష్మారెడ్డి, ఎండి.జమీల్, బుచ్చన్న, దండ రాఘవ రెడ్డి, కె.రాజ్‌కుమార్, టి.సత్యనారాయణ, కాదాసి మల్లేష్, మహేందర్, సమ్మిరెడ్డి ఉన్నారు. సిఐటియు గోదావరిఖని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన చౌరస్తాలో ప్లకార్డ్సతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, నాయకులు మేదరి సారయ్య, నెర్వట్ల నరసయ్య, కట్ల శివకుమార్, రాజయ్య, కృష్ణ కుమార్, తిరుపతి, పరశు రాములు, అంజయ్య, మల్లేష్, గణేష్, సురేష్, రాంబాబు, కోమల, రోజా తదితరులున్నారు. దేశ వ్యాప్త సమ్మె సందర్భంగా కుందనపల్లి ఐఓసిఎల్ డిపో వద్ద కాంట్రాక్టు కార్మికులు, డ్రైవర్లు, క్లీనర్లు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. రామగుండం రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు రైల్వే స్టేషన్ ఎదుట నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.రామాచారి, ఎన్.బిక్షపతి, ఆలేటి మోహన్, పేరం రవీందర్, బొంకూరి మహేష్, ఎండి.యాసిన్, జ్యోతి, రాధిక, కట్ట స్వామి, వినోద్, లాలూ నాయక్ తదితరులున్నారు.

## సింగరేణి డైరెక్టర్ (పా)ను కలిసిన అధికారుల సంఘం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి డైరెక్టర్ (పా) గౌతం పొట్రూను గోదావరిఖనిలోని క్యాంప్ కార్యాలయంలో సింగరేణి అధికారుల సంఘం సభ్యులు కలిశారు. ఇటీవల నూతనంగా డైరెక్టర్ (పా)గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆయనకు శాలువా కప్పి, పూలబొకే అందజేసి సన్మానించారు. డైరెక్టర్ (పా) స్థాయిలో అధికారుల సంఘంతో గత నవంబర్ నెలలో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో అంగీకరించిన ఫ్రీ పవర్, ఐఐటి ఫీజు రియింబర్స్మెంట్ వసతులు అధికారులకు వర్తింపజేయాలని, పదోన్నతుల సమస్యలు పరిష్కరించాలని, సిఅండ్ఎండి జూన్ 21న హామీ ఇచ్చిన మేరకు పిఆర్‌పి చెల్లింపులు, సర్క్యులర్ వెంటనే ఇవ్వాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారుల సంఘం బ్రాంచ్ జనరల్ సెక్రటరీ పెద్ది నర్సింహులు, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ పొనగోటి శ్రీనివాస్, ఆర్జీ 1 ప్రెసిడెంట్ బి.మల్లేశం, జనరల్ సెక్రటరీ కె.మల్లేశం, వైస్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ రావుల దామోదర్ తదితరులున్నారు.

## నల్లబ్యాడ్జీలతో ఎన్టీపీసీ ఉద్యోగుల నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త:



దేశవ్యాప్త సమ్మె సందర్భంగా ఐఎన్‌టియుసి అనుబంధ ఎన్టీపీసీ మజ్దూర్ యూనియన్, సిఐటియు అనుబంధ ఎన్టీపీసీ యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఎన్టీపీసీ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తుల అమ్మకానికి ఏర్పాటు చేసిన నేషనల్ ఎస్సెట్ మాన్కిటెజేషన్ పైప్లైన్ను రద్దు చేయాలని, కాంట్రాక్టీకరణకు వ్యతిరేకంగా, పిఎస్‌యులలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు వేముల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి రాజేశ్వర్, ఎన్టీపీసీ యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షులు ఈదునూరి భూమయ్య, ప్రధాన కార్యదర్శి ఈ.రాజేశ్వర్, ఆర్.కుమార్, జి.బిక్షపతి తదితరులున్నారు.

## అడ్డున్న గద్దెను తొలగించిన ట్రాఫిక్ పోలీసులు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

సుల్తానాబాద్ ముఖ్య కూడలి యందు రాజీవ్ రహదారిని ఆనుకొని ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్ వద్ద ఉన్న గద్దెను ట్రాఫిక్ పోలీసులు బుధవారం తొలగించారు. వాహనాలకు, ప్రయాణికులకు అడ్డుగా ఉన్న గద్దెను పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ అనిల్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ కానిస్టేబుల్ సిరికొండ అనిల్ బుధవారం దగ్గరుండి జెసిబి సహాయంతో అడ్డుగా ఉన్న గద్దెను తొలగించారు. దీంతో వాహనదారులు ప్రయాణికులకు సౌకర్యంగా మారింది.



## 12 వరకు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం దరఖాస్తులకు గడువు పొడిగింపు
### -సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ గడు వును ఈ నెల 12వ తేదీ వరకు పొడిగించినట్లు సింగరేణి సిఅం డ్ఎండి ఎన్.బలరామ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రం నుంచి సివిల్స్ ప్రిలిమ్స్‌లో పాసై మెయిన్స్‌కు హాజరవుతున్న అభ్యర్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్లు వెల్లడిరచారు. దరఖాస్తుల స్వీకరణకు గతంలో ఇచ్చిన గడువు తేదీ ఈ నెల 7వ తేదీతో ముగిసిపోయిందని, అయితే అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు ఈ నెల 12వ తేదీ వరకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడిరచారు. సివిల్స్ ప్రిలిమ్స్‌లో పాసైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, 12వ తేదీలోగా దరఖాస్తులు ఆన్‌లైన్‌లో సమర్పించాలని కోరారు. అలాగే సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన సింగరేణి ఉద్యోగుల పిల్లలకు రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించ నున్నట్లు తెలిపారు.

## సీపీఎస్ విధానం రద్దు చేసి ఓపీఎస్ విధానం అమలు చేయాలి

భూపాలపల్లి, జూలై09, ప్రభాతవార్త

సీపీఎస్ విధానంను రద్దు చేసి ఓపీఎస్ విధానంను అమలు చేయాలని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ బూరుగు రవి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవన్‌లో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈసందర్భంగా బూరుగు రవి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చేయాలని, భూపాలపల్లి పట్టణంకు బ్యాడ్ క్లైమెట్ అలవెన్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సభ్యత్వ నమోదు చేపట్టాలని ఈ సందర్భంగా తీర్మానించారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేయకుంటే తిరుగుబాటు తప్పదు
### -సిఐటియు జిల్లా కార్యదర్శి ముత్యం రావు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



లేబర్ కోడ్స్ రద్దు చేయకుంటే కేంద్రంపై తిరుగుబాటు తప్పదని సిఐటియు జిల్లా కార్యదర్శి ముత్యంరావు అన్నారు. బుధవారం పట్టణంలో కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించి రెవిన్యూ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు నష్టం చేస్తూ, యజమానులకు లాభం చేసే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కార్మికులందరికీ నెలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్స్ తో చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక,ఉద్యోగ సంఘాలు పాల్గొన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చే నాలుగు లేబర్ కోడ్స్ అమలులోకి వస్తే ప్రస్తుతం 8 గంటల పని విధానం 12 గంటలుగా మారుతుందని,సమ్మె హక్కు నిర్వీర్యం అవుతుందని, ఇప్పటివరకు కార్మికులకు అందుతున్న పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, సెలవులు లాంటి సంక్షేమ చర్యలన్నీ ఆపివేస్తారని, కార్మిక సంఘాలు పెట్టుకునే అవకాశాన్ని లేకుండా ఈ లేబర్ కోడ్స్ లో పొందుపరిచారన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ ఆపరేటర్స్, గుమస్తాలు, లారీ డ్రైవర్స్, మున్సిపల్ కార్మికులు, అంగన్వాడి టీచర్లు, మహిళా కార్మికులు, తదితర రంగాల వారు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను కేంద్రం అవలంబిస్తే తీవ్ర పరిణామాలు

చొప్పదండి ప్రభాతవార్త,



కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యు శ్రీనివాస్ పవర్లూమ్ వర్కర్స్ జిల్లా యూనియన్ అధ్యక్షులు మారంపల్లి నాగభూషణం అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలో దేశవ్యాప్త కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో వారు పాల్గొని మాట్లాడారు బిజెపి అధికారంలోకి వచ్చి పది సంవత్సరాల కాలంలో ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని అన్నారు కార్మికులు దశాబ్ద కాలంగా పోరాటం చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు నాలుగు లేబర్ కోట్లు తీసుకురావడం పట్ల తీవ్ర అసహనాన్ని అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నామని తెలిపారు కార్మికులకు న్యాయం జరిగేంత వరకు న్యాయపోరాటం ఆపేది లేదని అన్నారు ఈ సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి కృష్ణారి హమాలియూనియన్ మండల కార్యదర్శి గంగిపల్లి కుమార్ అధ్యక్షులు శ్రీనివాస్ మున్సిపల్ యూనియన్ నాయకులు వడ్లూరి అంజయ్య కొత్తూరు లక్ష్మి ్మ నాయకులు మురళి నర్సింగ్గం మల్లేశం శేఖర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

చొప్పదండి వార్త



# చేపల వేట నిషేధం...

జూలై,ఆగస్టు నెలలు చేపలు గుడ్లు పెట్టి పిల్లలు చేసే తరుణం..

చేపల పునరుత్పత్తి ఇది అనువైన సమయం.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లాలో భారీ వర్షపాతం నమోదు అవుతున్నందున గోదావరి పరివాహక ప్రాంతంలోని మత్స్యకారులు ఎవరు కూడా గోదావరిలో చేపల వేటకు వేల్లకుడదని, ప్రభుత్వ ఉత్తర్వుల నెం:186 /పశు సంవర్ధక శాఖ, మత్స్యశాఖ తేది :25/11/1995 ప్రకారము జూలై, ఆగష్టు మాసములలో చేపల వేట నిషిద్ధమని, ఈ రెండు నెలలు చేపలు గ్రుడ్లు పెట్టి పిల్లలు చేసే సమయమని, చేపలు వేటాడుట నిషిద్ధమైనదని, సంఘ సభ్యులకు తెలియజేస్తూ బుధవారం జిల్లా మత్స్యశాఖ అధికారి టి. సల్మాన్ రాజ్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా మత్స్యకారులు ఎవరు జలాశయాలు, చెరువులు, కుంటలు, వాగులలో కానీ చేపల వేటకు,ఈతకు వెళ్లకూడదని, సంఘం పరిదిలో ఉన్న చెరువులు మత్తడి పోసేటప్పుడు, మత్తడి పోసే ప్రాంతములో ఎటువంటి సిమెంటు దిమ్మేలు,ఇనుప జాలీలు,కర్రలు,వలలు పెట్టకూడదని వీటిని ఏర్పరచడం వలన చెరువు కట్టలు,తెగిపోయే ప్రమాదము కలదని, ఒకవేళ ఏదైనా మత్స్యపారిశ్రామిక సహకార సంఘం వారు కానీ, మత్స్యకారులు గానీ ప్రభుత్వ ఉత్తర్వులు అతిక్రమించినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని జిల్లా మత్స్యశాఖ అధికారి టి. సల్మాన్ రాజ్ తెలిపారు.

# మెడికల్ లీగల్ టెస్టుల్లో సీఐ ప్రదీప్ కుమార్ కు బంగారు పతకం

చొప్పదండి ప్రభాతవార్త,




రాజన్న జోన్ స్థాయి తెలంగాణ రాష్ట్ర పోలీస్ డ్యూటీ మీట్ పోటీలలో చొప్పదండి సిఐప్రదీప్ కుమార్ పాల్గొని బంగారు పతకాన్ని సాధించారు ఈ మేరకు కరీంనగర్లో నిర్వహించిన ఈ పోటీలలో చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్ మెడికల్ లీగల్ టెస్ట్ విభాగంలో పాల్గొని బంగారు పతకాన్ని సాధించగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం బంగారు పథకాన్ని ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందించారు సిద్దిపేట కు చెందిన ఎస్ఐ రఘుపతి కి వెండి పథకం గంగాధర్ ఎస్సై వంశీకృష్ణకు కాంస పథకం ఈ విభాగంలో లభించాయి ఇదిలా ఉండగా చొప్పదండి సర్కిల్ పరిధిలోని గంగాధర ఎస్సై వంశీకృష్ణ ఫోర్ ఇన్స్నిక్ సైన్స్ వ్రాతపరీక్షలో పాల్గొని బంగారు పతకం సాధించగా కరీంనగర్ సిపి బంగారు పతకాన్ని ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందించారు

# మట్టి వాసన తెలిసిన మట్టి మనిషి సీతక్క : గడ్డం.సంతోష్

సీతక్కకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సింగారం సింగర్ చిన్నోడు

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లా మంత్రి సీతక్క క్యాంపు కార్యాలయంలో ఈరోజు ఆమె పుట్టినరోజు వేడుకలను అభిమానులు,పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తన గానంతో, మరపురాని పాటలతో మంత్రి సీతక్కకు పాటల పట్టాభిషేకం చేసిన సింగారం సింగర్ చిన్నోడు గడ్డం.సంతోష్ మంత్రి సీతక్కను జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ క్రమంలో ప్రభాతవార్త ప్రతినిధితో గడ్డం సంతోష్ మాట్లాడుతూ... మట్టి వాసననుండి పుట్టే పల్లె పదాలంటే తనకెంతో మక్కువ అని,కల్మషం లేని మట్టి మనిషి సీతక్క పై పాడిన అనేక పాటలు ఎంతో ప్రజాధరణ పొందడానికి అవే కారణమన్నారు.రాబోయే రోజులలో మరెన్నో ప్రజాదరణ



పొందే పాటల రూపకల్పనకు బీజం వేస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చరువు చేసిన మంత్రి సీతక్క పై త్వరలో ఒక ఆల్బమ్ చేయబోతున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగర్ గడ్డం సంతోష్ తో పాటు, ఆజాద్ పాల్గొన్నారు

# ఆర్థిక పునరావాసం స్కీమ్ క్రింద రూ. 50 వేల ఆర్థిక సహాయం

గంగాధరలో లబ్ధిదారురాలికి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే సత్యం



**గంగాధర, ప్రభాతవార్త..** తెలంగాణ రాష్ట్రంలోని వికలాంగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. వికలాంగులకు ఆర్థికంగా భరోసా కల్పించడానికి ప్రభుత్వం ఆర్థిక పునరావాస స్కీమును ప్రవేశపెట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి చెందిన మామిడిపల్లి విజయ కు ఆర్థిక పునరావాస భరోసా పథకం క్రింద 100!! సబ్సిడీతో రూ. 50 వేల ఆర్థిక సహాయం మంజూరు అయింది. బుధవారం గంగాధర మండలం మధురానగర్ లోని ప్రజా కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లబ్ధిదారురాలికి పరిహారం చెక్కును అందజేశారు. 100!! సబ్సిడీపై ఆర్థిక సహాయాన్ని మంజూరి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇందుకోసం సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు విజయ కృతజ్ఞతలు తెలిపారు.

# దివ్యాంగులకు మోటార్ వెహికల్స్ పంపిణీ.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో బుధవారం జిల్లా సంక్షేమ శాఖ, మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు రెండు మోటారు వెహికల్స్ ను కోడిసెలకుంట గ్రామంలోని బానోతు యాకూబ్,నర్సాపూర్ గ్రామం గుర్రం శ్రీహరి లకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలసి పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి టి.రవి,సి.డి.పి.ఓ. శిరీష, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు



**ప్రభాత వార్త వాజేడు** ములుగు జిల్లా వాజేడు మండలంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) 54వ పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు ఎస్సి హాస్టల్లోని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రి సీతక్క నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తమ సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నాను అని ఆయన తెలిపారు ఈ వేడుకల్లో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంత్రి సీతక్క శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దాట్ల సీతారామరాజు, నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాజావలి అనుముల సంజీవ్,చెన్నం శ్రీను, గుద్దేటి ఏసు తదితరులు పాల్గొన్నారు

# కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ సిహెచ్.మహేందర్ జి.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

మోడల్ స్కూల్ జవహర్ నగర్, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం చల్వాయిలో ఏర్పాటు చేయబడిన కంప్యూటర్ ల్యాబ్ ను బుధవారం ములుగు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్.మహేందర్ జి ప్రారంభోత్సవం చేశారు.ఈ రెండు పాఠశాలలలో ప్రతి పాఠశాలకి 10 కంప్యూటర్లు,ఒక ప్రింటర్ అందజేసినటువంటి డాక్టర్ అంబటి శ్రీజన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అగ్రికల్చర్ కాలేజ్ ఆరెపల్లి వరంగల్ వారిని, ఏ.శ్రీధర్ రాజు ఫౌండర్ ప్రెసిడెంట్ కాకతీయ కళ పీఠం వరంగల్ వారిని అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్.మహేందర్ జి అభినందించారు.ఈ కార్యక్రమంలో జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ గ్యాదరి రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, మోడల్ స్కూల్ జవహర్ నగర్ ప్రిన్సిపల్ కృష్ణ,కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం చల్వాయి స్పెషల్ ఆఫీసర్ వెంకట లక్ష్మి,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ, మైసమ్మ తల్లి బోనాల మహోత్సవం

◈ బోనాల మహోత్సవంలో పాల్గొన్న

## బిఆర్ఎస్ వేములవాడ ఇన్‌ఛార్జి

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ పట్టణానికి చెందిన టాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం పోచమ్మ మైసమ్మ తల్లి అమ్మవార్లకు ఘనంగా బోనాల పండగ నిర్వహించారు. ఈ మహోత్సవానికి బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహా రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ వారు బోనాల మహోత్సవం నిర్వహించడం చాలా శుభప్రదమని అన్నారు. వారి వ్యాపారాలు,కుటుంబాలు మంచిగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సెస్ డైరెక్టర్లు రామతీర్థపు రాజు, గజానంద రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి



విజయ్, సిరిగిరి చందు, నరాల శేఖర్, గోలి మహేష్, జోగిని శంకర్, ముద్రకోల వెంకటేశం, నాయకులు నరాల దేవేందర్, నీలం శేఖర్, కొండ కనకయ్య, కొండ నర్సయ్య, వాసాల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, మల్లేశం, సుంకపాక రాజు, రాజేందర్, గోస్కుల రవి, మాడిశెట్టి కృపాల్, మంతెన సందీప్, రాకేష్, బియ్యాల ప్రమోద్, డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు వాసాల మధుసూదన్, ఉపాధ్యక్షులు వెంకటేష్, సభ్యులు తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## వేములవాడ రూరల్ మండల బిజెపి కార్యవర్గం నియామకం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండల బిజెపి అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షులు గా పల్లికొండ నారాయణ,లింగంపల్లి కుంటవ్వంచెరువుల విజయ,గుంటి వంశీకృష్ణ ,మండల ప్రధాన కార్యదర్శులు గా తోట శేఖర్ వనపర్తి పరశురాములు మండల కార్యదర్శి గా గుమ్మడి శ్రీనివాస్ చిందం కుమార్ ,పొన్నం మేఘన,మందా రాజేందర్, కోశాధికారిగా ఆవులూరి రమ్య సోషల్ మీడియా కన్వీనర్ గా చింతకుంట గౌతమ్ నియమించినట్లు ఆయన తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు.

## సుభాష్ నగర్ గల్లీ మైసమ్మ బోనాల్లో పాల్గొన్న చల్మెడ

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడలోని సుభాష్ నగర్ గల్లీ మైసమ్మ బోనాల పండుగలో బుధవారం బిఆర్ఎస్ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మి నర్సింహా రావు, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సుభాష్ నగర్‌లో గల్లీ మైసమ్మ అమ్మవారికి వార్డు ప్రజలు అందరూ కలిసి బోనాల పండుగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, వారి కుటుంబాలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నామని అన్నారు. ఈ వేడుకలో మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, నరాల శేఖర్, గోలి హహేష్, ముద్రకోల వెంకటేశం, నాయకులు నరాల దేవేందర్, నీలం శేఖర్, కొండ నర్సయ్య, చింతలటానం నవీన్, వాసాల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, మల్లేశం, గోస్కుల రవి, మంతెన సందీప్, గోపు మధు, బియ్యాల ప్రమోద్ తదితరులున్నారు.

## జామ మసీదు అభివృద్ధికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హామీ

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలోని ఉప్పుగడ్డ వీధిలో ఉన్న జామ మసీద్‌ను బుధవారం సందర్శించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ముస్లిం కమిటీ, మసీద్ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ అక్రం, జామ మసీదు అధ్యక్షుడు నవాబ్ ఖాన్‌లతో పాటు సభ్యులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మసీదు పునర్నిర్మాణానికి నిధుల మంజూరుపై వినతిపత్రం అందజేశారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, వక్ఫ్ బోర్డు చైర్మన్‌ను ఫోన్‌లో సంప్రదించగా మసీదు పునర్నిర్మాణానికి సంబంధించిన సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మైనార్టీ శాఖ మంత్రులతో చర్చించి అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ సీనియర్ నాయకుడు అబ్దుల్ రజాక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్‌కె సాబిర్, ముస్లిం కమిటీ సభ్యులు ఎస్‌డీ షబ్బీర్, మోసిన్, నాసిర్, యూసుఫ్, షరీఫ్, రహూఫ్ ఖాన్, షరీఫ్ బాబా, కైఫ్, సోహెల్, కాంగ్రెస్ ముస్లిం నేతలు పాల్గొన్నారు.

## చందుర్తి మండలంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు

చందుర్తి జులై 9 ప్రభాతవార్త:



చందుర్తి మండలం కిష్టంపేట, బండపల్లి తదితర గ్రామాల్లో బుధవారం ఇందిరా మహిళ శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కిష్టంపేట మహిళా సంఘం సి ఎ మొకినపల్లి అంజలి అన్నారు.ప్రభుత్వాలు మహిళల ఆర్థిక స్వావలంబనకు అనేక పథకాలు తీసుకొచ్చిందని, స్వయం ఉపాధి, బ్యాంకు లింకేజి రుణాలు, వడ్డీ లేని రాయితీ రుణాలు, ఆర్టీసీ బస్సు ల కోసం పెట్టుబడి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల నిర్వహణ వలు కార్యక్రమాలు మహిళల ద్వారానే చేపడుతుందన్నారు. ఈ అవకాశాలు వినియోగించుకోని ఆర్థికంగా ఎదగాలన్నారు.ఈ కార్యక్రమం లో కిష్టంపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి పర్శరాములు,వి వో అధ్యక్షురాలు ఉగిలే జ్యోష్ణ గ్రామ మహిళా సంఘం సభ్యులుపాల్గొన్నారు.

## 14 నుంచి ఆర్టిజన్‌ల నిరవధిక సమ్మె

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఈ నెల 14 నుండి టివిఎసి జెఎసి ఆధ్వర్యంలో ఆర్టిజన్ కార్మికుల నిరవధిక సమ్మెలోకి దిగనున్నట్లు జెఎసి జిల్లా చైర్మన్ ఎం.కిషన్ రెడ్డి తెలిపారు. పెద్దపల్లి ఎన్‌పిడిసిఎల్ ఎస్ఈ కార్యాలయం ఆవరణలో బుధవారం సమ్మె పోస్టర్లు ఆవిష్కరించారు. జిల్లాలోని ఆర్టిజన్లు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని కార్మికులు అందరూ సమ్మెలో పాల్గొనేలా మండలాల వారిగా విస్తృత ప్రచారం చేయాలని సంఘం నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ మారుపాక తిరుపతి, షఫీ, దూడపాక ఓదెలు, కాంపెల్లి రఘు, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ సర్కారు కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



ఇప్పటికైనా మోడీ సర్కారు కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని సింగరేణి కార్మిక సంఘాల జెఏసి నాయకులు అన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 ఆపరేషన్స్ సైట్, ఆఫీస్ గేట్ వద్ద ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో జెఏసి నాయకులు సమ్మె ప్రభావాన్ని పరిశీలించారు. సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైవి రావు, డిటి రావు, మల్లేష్, బంక శేఖర్, చల్ల శేఖర్, కుమ్మరి శ్రీనివాస్, సంజీవ్, నాగేల్లి సాంబయ్య, పింగిలి సంపత్ రెడ్డి, దేవ శ్రీనివాస్, సైన్ల సత్యనారాయణ, ఎన్.శ్రీనివాస రావు, జి.వెంకటస్వామి, ప్రవీణ్ రెడ్డి, రవికుమార్, రామచంద్రరావు, చంద్రయ్య, రాజన్న, తిరుపతి, ఐరేని ఉదయ్, జగదీష్ తదితరులున్నారు.

## దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఆర్టీసీ కార్మికుల నిరసన

ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం వరంగల్ వన్ డిపో ముందు కేంద్ర ప్రభుత్వ విధానాలు వ్యతిరేకంగా ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు తమ నిరసనను తెలిపారు. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని యధావిధిగా తిరిగి 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని జాయింట్ యాక్షన్ కమిటీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్టాఫ్ అండ్ వర్కర్ ఫెడరేషన్ , ఎంప్లాయిస్ యూనియన్, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిటీ లోని మూడు డిపోలకు సంబంధించిన అధ్యక్ష , కార్యదర్శులు, స్టాఫ్ అండ్ వర్కర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సి.హెచ్. రామ్ చందర్, రీజినల్ అధ్యక్ష కార్యదర్శులు టి ఎల్లయ్య, ఉపేంద్ర చారి, వై శ్రీనివాస్, ఎండి సాజిద్, ఆర్కే స్వామి, రమణ తదితరులతో పాటు సిటీలోని మూడు డిపోలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్‌దుస్తులు అందించిన ఎస్ఐ భాస్కర్‌రెడ్డి



**బచ్చన్నపేట, జూలై 9 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం పోచన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో వరంగల్ జిల్లా మహేశ్వరంకు చెందిన ఎం.భాస్కర్‌రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా విధులు నిర్వహిస్తు పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు, అసెంబ్లీ నిర్వహణకోసం యాంప్లిఫైయర్, మౌత్ పీస్ అందచేశారు. ఈ సందర్భంలో విద్యార్థులకు డ్రగ్స్ వాడకం వల్ల కలిగే ప్రమాదాల పైన, సైబర్ సెక్యూరిటీపై అవగాహన కల్పించారు. కాగా, భాస్కర్‌రెడ్డి పాఠశాలలో ఎస్ఎ ఇంగ్లీషు బోధించే ఉపాధ్యాయుడి బంధువు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డివిఎల్ఎన్ మూర్తి, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఝాన్సీ, రత్నాదేవి, గిరీష్, మంజుల, అంజయ్య, బాల్‌రెడ్డి, యాదగిరి, రాజకుమార్, శశిధర్ రాజు, శిరీష, కరుణాకర్, నాగేశ్వర్ ఉన్నారు.

# పనిగంటల పెంపుపై జీపీ కార్మికుల నిరసన



**తరిగొప్పుల, జూలై 9 ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు ములుగు రాంనారాయణ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం జారిచేసిన పనిగంటల పెంపు జిఓను రద్దు చెయ్యాలని కోరుతూ తరిగొప్పుల మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపి అట్టి జిఓ కాపీని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రాంనారాయణ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల రోజువారీ పనిగంటలను 8 గంటల నుండి 10గంటలకు పెంచడం వల్ల పెట్టుబడి దారులకు,కార్పొరేట్లకు లాభాలు చేకూరడం తప్ప కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేదని, దీనిని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ జిల్లా సభ్యుడు నారోజు రాంచంద్రం, జాగిరు రాజ కొమురయ్య, జల్లి సిద్ధిరాములు, సాంబయ్య, మైసయ్య, సరిత, సతీష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళల అభివృద్ధి

**బచ్చన్నపేట, జూలై 9 ప్రభాతవార్త :**



మహిళల ఆర్థిక అభివృద్ధికోసం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే కృషి చేస్తుందని కాంగ్రెస్‌పార్టీ మహిళ మండల అధ్యక్షులు భాగ్యలక్ష్మీ అన్నారు. బుధవారం లింగంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మహిళశక్తి ఉత్సవాలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రచన మండల సమైక్య అధ్యక్షురాలు పచ్చిమడ్ల స్వప్న సిసి నర్సింహులు, గ్రామపంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ మహిళమండలి అధ్యక్షులు భాగ్యలక్ష్మీ, వి.ఓ.అధ్యక్షులు లావణ్య, స్వప్న, వి.ఓ.ఎలు సంధ్యారాణి, అమృత, అన్ని సంఘాల అధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టై బెల్టుల పంపిణీ

**తుర్కపల్లి, జూన్ 9 ప్రభాత వార్త**

తుర్కపల్లి మండలం దత్తాయ పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాధికారి మాలతి చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు టై, బెల్టులు, డైరీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యున్నత విద్య విద్యార్థులకు అందుతుందని తల్లిదండ్రులందరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వరూపారాణి, అనురాధ, శ్రీధర్, లక్ష్మణ్, సి ఆర్ పి వీరస్వామి, చందర్, శీను, సుమలత భవాని

# మధ్యాహ్న భోజన నిర్వాహకుల పాత్ర కీలకం



**మంథని ప్రభాతవార్త**

మ్తంథని లోని ప్రభుత్వ రంగ విద్యా వ్యవస్థలో మధ్యాహ్న భోజన వివాహకుల పాత్ర చాలా కీలకమని మంథని విద్యార్థి యువత అధ్యక్షులు కొండల మారుతి అన్నారు. గురు పౌర్ణమి పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ఆయన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవంట వారి భోజన సేవలతో పిల్లల చదువులకు అణువైన మార్గం ఏర్పాటు జరిగేలా చేస్తున్నారు అన్నారు. నారమల్ల కృష్ణ మాట్లాడుతూ తమ షార్ట్ ఫిలిమ్స్ యునిట్ సౌజన్యం తో చిన్నారుల చదువులు వారి ఆకలి సౌకర్యాలు గురించి చిత్రం రాబోతుంది అని అన్నారు.పాఠశాలలో చదువుకునే విద్యార్థులను తమ స్వంత పిల్లలు గా భావించి వారికి నిర్దిష్ట భోజన కార్యాచరణ ఆచరిస్తున్నమనీ. అయితే ప్రభుత్వం మరి కొన్ని సౌఖర్యాలు తమకు జీత భత్యాల ను హెచ్చింపు చేయాలనీ మధ్యాహ్నం భోజనం.గురుపౌర్ణమి అను సందానం గా నిర్వహించిన వంట వార్పు సిబ్బంది ఆత్మీయ కార్యక్రమంలో రాజేశ్వరీ, మమత తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**మంథని ప్రభాతవార్త**

మంథని మున్సిపల్ కమిషనర్ వెంకన్నను మంథని డివిజన్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు శాలువాతో సన్మానించి సత్కరించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకన్నను కాంగ్రెస్ పార్టీ డివిజన్ సెల్ అధ్యక్షులు గోటికారి కిషన్ జి ఆధ్వర్యంలో నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ నాయకులు భీముని లింగయ్య గౌడ్, వంగల తిరుమలేష్, బూడిద తిరుపతి, సిరికొండ నాగయ్య, పూసాల బాలాజీ, కొమురోజు వేణు, ములుగోజు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**ముత్తారం, ప్రభాతవార్త.**



ముత్తారం మండలం అడవీ శ్రీరాం పూర్ గ్రామానికి చెందిన నిమ్మతి చంద్రయ్య ఇటీవల మరణించాడు. మృతుని కుటుంబాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ముత్తారం గ్రామానికి చెందిన అల్లం దేవేందర్ పాము కాటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా అతన్ని పుట్ట మధూకర్ పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు శేరు స్వామి, కూరాకుల ఓదెలు, రమేష్ తదితరులున్నారు.



# మంథని వార్త

# గ్రామంలో ఖర్చు చేసిన నిధులపై పూర్తి సమాచారం ఇవ్వండి

**మంథని రూరల్ ప్రభాతవార్త**



మండలంలోని పోతారం గ్రామంలో 2018 నుండి 2025 జూన్ వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చిన నిధుల నుండి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల, చేసిన ఖర్చుల వివరాలు తెలుపుతూ పూర్తి వివరాలు అందించాలని కారంగుల సురేష్ సమాచార హక్కు చట్టం ద్వారా గ్రామ కార్యదర్శికి దరఖాస్తు చేశారు. సమాచార హక్కు చట్టం ద్వారా తనకు పూర్తి వివరాలతో కూడిన సమాచారం ఇవ్వాలని బుధవారం పోతారం గ్రామ కార్యదర్శికి దరఖాస్తు సమర్పించారు. 2018 నుండి 2025 జూన్ వరకు ప్రతి సంవత్సరం గ్రామంలో ఏఏ అభివృద్ధి పనులు చేపట్టారు వాటికి సంబంధించిన ఖర్చులతో పాటు పూర్తి సమాచారాన్ని అందించాలని ఆయన కోరారు.

# వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



**మంథని ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. బుధవారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీనివాస హాస్పిటల్ వైద్యులు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సలహాలు సూచనలు అందజేశారు. షుగర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు పరీక్షలు చేసుకుంటూ జాగ్రత్తలు వహించాలని శ్రీనివాస హాస్పిటల్ వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని శ్రీనివాసరావు హాస్పిటల్ ల్యాబ్ టెక్నీషియన్ లు చుంచు శ్రీధర్, శనిగరపు అరవింద్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి రమేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి గంధం ఆంజనేయులు, జర్నలిస్టులు పోతరాజు సమ్మయ్య, లక్కాకుల నాగరాజు, తగరం రాజు, జంజర్ల శంకర్, కర్రు శ్రీనివాస్, తాటి సమ్మయ్య గౌడ్, ఇసంపల్లి కొమురయ్య, మాచిడి జనార్ధన్, కొమరోజు శ్రీనివాస్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మహాలక్ష్మి అమ్మవారి శాకాంబరి ఉత్సవం

**మంథని ప్రభాతవార్త**



ఆషాడ మాసం, వ్యాస పౌర్ణమిని పురస్కరించుకొని మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో శాకాంబరి ఉత్సవాన్ని గురువారం నిర్వహించినట్లు ఆలయ అర్చకులు మారుపాక ప్రశాంత్ శర్మ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలుతో పాటు సామూహిక శ్రీ లలితా పారాయణాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అమ్మవారి మూలవిరాట్ తో పాటు ఆలయ ప్రాంగణాన్ని వివిధ రకాల కూరగాయలు, పూలతో అలంకరించినన్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయడంతో పాటు తీర్థ అన్నప్రసాదాలు స్వీకరించాలను కోరారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

నెల్లికుదురు,జూలై 9, (ప్రభాతవార్త)



కార్మిక వ్యతిరేక లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని,డ్రైవర్‌లను గిగ్ కార్మికులలో చేర్చొద్దని,కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరటామే రాజీలేని మార్గమని సిఐటియు,ఏఐటియుసీ,ఐఎఫ్టియు,బిఆర్‌టియు ప్రజాసంఘాల నాయకులు అన్నారు.మంగళవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్లో ఆయా సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు.అనంతరం సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ....కార్మిక వ్యతిరేఖమైన నాల్గు లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని,అంగన్‌వాడీ,ఆశా వర్కర్లలతోపాటు వివిధ రంగాల్లో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలన్నారు.డ్రైవర్‌లను గిగ్ కార్మికులలో చేర్చవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇ సైదులు,నాగన్న,డ్రైవర్ల సంఘం ప్రతినిధులు సూదగాని ఉపేందర్,నరేష్ల రాము,దేశగాని రమేష్,తోట యాకయ్య, వీరలక్ష్మి,పద్మ,సరోజ,శ్రీదేవి,సునిత,విజయ,మంజుల,సుగుణ,మహేశ్వరీ, కవిత,ఆదిలక్ష్మి,స్వరూప,బొల్లం ఎల్లయ్య, హన్మంతు, సురేష్, ఎల్లయ్య, పుల్లయ్య,ఐలేష్,శ్రీను,వెంకన్న,కౌసల్య,సునిత తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలను కాపాడుకోవాలి

### సిపిఎం జిల్లా నాయకులు గుణగంటి మోహన్

నర్సింహులపేట.... జూలై 9 (ప్రభాతవార్త...




కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అరాచక విధానాలకు వ్యతిరేకంగా పోరాడే కార్మిక చట్టాలను కాపాడుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు గునుగంటి మోహన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె సందర్భంగా ర్యాలీ నిర్వహించి అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ రమేష్ బాబుకు అందజేసి అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను ప్రభుత్వాలు అణిచివేయడం జరుగుతుందని అటు వ్యవసాయ రంగాన్ని వ్యవసాయ అనుబంధ ఉపాధిహామీ రంగాన్ని దెబ్బతీసే విధంగా పార్లమెంటు నిర్ణయాలు చేస్తున్నారని ఆరోపించారు కార్మికులందరూ ఐక్యంగా ఉండి కార్మిక చట్టాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ కార్యక్రమంలో కుల వివక్ష పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి మందులయాకు గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి హరినాయక్ కూలి సంఘం నాయకులు ఎనగాళ్ల సోమిరెడ్డి భవన నిర్మాణ కార్మికులు ఉస్మాన్ అంగన్వాడి కార్మికులు సమ్మెట లలిత శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అలసత్వంతోనే ఆలయ అధికారులపై దాడులు

నర్సింహులపేట,జూలై09... (ప్రభాత వార్త..



అలసత్వంతోనే ఆలయ అధికారులపై దాడులు జరుగుతున్నాయని భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్జుల సూర్యప్రకాష్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.బుధవారం ఆయన ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ..భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి సంబంధించిన ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతం పురుషోత్తయపట్నంలో ఉన్న ఆలయ భూముల ఆక్రమణలను అడ్డుకునేందుకు వెళ్లిన ఆలయ ఈఓ రమాదేవిపై గ్రామస్తులు దాడి చేయడం హేయమైన చర్యగా పేర్కొన్నారు.ఆమె స్పృహతప్పి పడిపోవడం బాధాకరమన్నారు.భద్రాచలం రామాలయానికి చెందిన 889 ఎకరాల భూమి చాలా కాలంగా ఆక్రమణకు గురైందని ఈ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు దేవస్థానానికి అనుకూలంగా తీర్పు ఇచ్చిందని ఆలయ భూములకు సంబంధించి దేవస్థానానికి పట్టాదార్ పాస్ పుస్తకాలు కూడా వచ్చాయని అన్నారు.ఈ క్రమంలో నిర్మాణాలు చేపట్టొద్దని అడ్డుకునేందుకు వెళ్లిన ఆలయ ఈవోపై కర్రలతో దాడి చేయడం అమానుషమన్నారు.ఈ ఘటనపై ముఖ్యమంత్రి మరియు దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంత్రి స్పందించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆరోగ్య సిబ్బందిని రెగ్యులర్ చేయాలి

తొర్రూరు జూలై 9 (ప్రభాతవార్త

జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం) కింద కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బందిని రెగ్యులర్ చేయాలని ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు.బుధవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట నిరసన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బంది సేవలను క్రమబద్ధీకరించాలన్నారు. 2018లో 510 జీవో ద్వారా నష్టపోయిన ఎన్ హెచ్ ఎం అన్ని కేటగిరీల ఉద్యోగులందరికీ బేసిక్ పే అమలు చేయాలన్నారు.కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన వారికి రూ.10 లక్షల బెనిఫిట్ అందించాలన్నారు.ఏజెన్సీ వ్యవస్థ రద్దు చేసి ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలన్నారు.మహిళా ఉద్యోగులకు 180 రోజుల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలన్నారు. నాయకులు బి. శోభ, బి.ప్రేమలత, కె.శారద, సృజన,డి.జ్యోత్స్న,నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల కోసం పోరాడి సాధించింది కమ్యూనిస్టులే

వైరా,జూలై09,(ప్రభాతవార్త:

హక్కుల కోసం పోరాడి సాధించింది కమ్యూనిస్టులేనని కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. అధికారం లేకపోయినా ప్రజల పక్షాన నిరంతరం పోరాడి సమస్యల పరిష్కారానికి కృషి చేసేది కమ్యూనిస్టులేనన్నారు. వైరా మండలం సిపిఐ 17వ మహాసభ బుధవారం మిట్టపల్లి రాఘవరావు, అమరనేని పరశురాంలు అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా వైరాలో జరిగింది. సభకు ముఖ్య అతిథిగా హాజరైన సురేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం, స్వాతంత్ర్యం అనంతరం ప్రజల కోసం పోరాడిన చరిత్ర సిపిఐ సొంతమని అన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే ఆంగ్లేయులపై తిరుగుబాటు చేసి సంపూర్ణ స్వాతంత్ర్యానికి కమ్యూనిస్టులు పిలుపునిచ్చారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో భూమి, భుక్తి, విముక్తి కోసం మహత్తర తెలంగాణ సాయుధ పోరాటాన్ని నిర్వహించిందని ఈ పోరాటంలో నాలుగు వేల మంది అమరులు బలయ్యారని ఆయన తెలిపారు. గతంలో బ్యాంకుల జాతీయరణ, భూ పంపిణీ లాంటి వాటిని సాధించామని ఇటీవల కాలంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, సమాచార హక్కు చట్టం,పింఛన్ల పెంపుదల సాధించడం జరిగిందన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే కార్మికులకు, కర్షకులకు హక్కులు సాధించబడ్డాయని అన్నారు. వందేళ్ల పోరాట క్రమంలో చారిత్రక పోరాటాలకు నాయకత్వం వహించిన కమ్యూనిస్టు పార్టీకి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గణనీయమైన బలం కలిగి అటు బిజెపి మతతత్వానికి ఇటు బూర్జువా పార్టీల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం సాగిస్తుందని సురేష్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీతో సిపిఐది ఎన్నికల అవగాహన మాత్రమేనని ప్రజలకు అమలు చేయాల్సిన సంక్షేమ పథకాల కోసం జరిగే పోరాటంలో రాజీ లేదని ఆయన స్పష్టం చేశారు. సిపిఐ జిల్లా మహాసభలు 19,20 తేదీల్లో మధిరలో జరగనున్నాయని, 600 మంది ప్రతినిధులు మహాసభలకు హాజరుకానున్నారని సురేష్ తెలిపారు. శత సంవత్సర ఉత్సవ ముగింపు సభ డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనుందని, ఈ సందర్భంగా ఐదు లక్షల మందితో ప్రదర్శన నిర్వహించనున్నామని అన్నారు. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, మండల కార్యదర్శి యామాల గోపాలరావు, నాయకులు గారపాటి అశోక్, కొండా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డేవిడ్‌రాజు తదితరులు సిపిఐలో చేరారు. సిపిఐ వైరా మండల కార్యదర్శిగా యామాల గోపాలరావు మరోమారు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ వైరా మండలంలో పార్టీ విస్తృతి కోసం పనిచేయనున్నామని అన్నారు. పార్టీ కార్యాచరణను అమలు చేస్తామని గోపాలరావు తెలిపారు. మండల సహాయ కార్యదర్శిగా వెంకటనర్సింహారావు ఎన్నికయ్యారు.

**అమరుల ఆశయ సాధనకు పునరంకితమవుదాం: బాగం**

ప్రజల హక్కులు, స్వేచ్ఛ, సంక్షేమం కోసం పోరాడిన అమరుల ఆశయ సాధనకు పునరంకితమవుదామని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. త్యాగాల బాటలో నడిచి పేదల పక్షాన పని చేసిన ఐలూరి శ్రీనివాసరెడ్డి ధన్యుడు అన్నారు. వైరాలోని మధిర రోడ్డులో ఐలూరి శ్రీనివాసరెడ్డి స్మారక స్థూపాన్ని పునర్ నిర్మించగా బుధవారం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ ఐలూరి శ్రీనివాసరెడ్డి కమ్యూనిస్టు పార్టీలో కరుడుగట్టిన కార్యకర్తలా పనిచేశారని యువజన ఉద్యమంలో కూడా మధిర డివిజన్ నాయకునిగా పనిచేశారని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటమే అమరులకు మనమిచ్చే ఘన నివాళి అని హేమంతరావు తెలిపారు. స్థూప ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, మండల కార్యదర్శి యామాల గోపాలరావు, మిట్టపల్లి రాఘవరావు, మూటా కొండవ, గారపాటి అశోక్, యాకుబ్‌అలీ, అమరనేని పరశురాములు, రాజేష్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విశ్రాంతి భవనం మంజూరి చేయడం హర్షనీయం

### రూ.3కోట్ల 35లక్షలు

నెల్లికుదురు,జూలై 9, (ప్రభాతవార్త



మండల కేంద్రం నెల్లికుదుకు రూ.3కోట్ల 35లక్షలతో విశ్రాంతి భవనం,షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణం చేయుటకుగాను మంజూరి చేయడం హర్షనీయమని డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,మండల యూత్ అధ్యక్షులు మద్ది రాజేష్,నాయకులు ఆకుతోట సతీష్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో మండల కేంద్రంలో ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు.కాంగ్రెస్ పార్టీ పాలనలో అతికొద్ది సమయంలో నేడు రూ.3కోట్ల 35లక్షలతో విశ్రాంతి భవనంతోపాటు షాపింగ్ కాంప్లెక్సు మంజూరి ఇవ్వడం పట్ల సిఎం రేవంత్‌రెడ్డి,రాష్ట్ర రహదారులు,భవనాల శాఖమాత్యులు కోమటి రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే డా.మురళీనాయక్ మండల ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.రూ.3కోట్ల 35లక్షలను మంజూరి ఇచ్చిన రాష్ట్ర రహదారులు,భవనాల శాఖమాత్యులు కోమటి రెడ్డికి పుష్పగుచ్ఛాన్ని అందచేసి,శాలువాతో సన్మానించినట్లు తెలిపారు.

## కార్మికులకు వ్యతిరేకమైన నల్ల చట్టాలు రద్దు చెయాలి

ఇనుగుర్తి (ప్రభాతవార్త జూలై 9



కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం బడా పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మిక చట్టాలను కాలరాస్తూ కార్మికులను శ్రమ దోపిడీ గురిచేస్తూ వ్యాపార వర్గాలకు లాభాలు చేకూర్చే విధంగా వ్యవహరిస్తున్నారని సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు మండల కేంద్రంలోని పెద్ద బస్టాండ్ సెంటర్లో జిపి కార్మికుల మండల అధ్యక్షులు బొల్ల రాములు,స్వరూప ఆధ్వర్యంలో గంట పాటు రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా మండల కార్యదర్శి జల్లే జయరాజ్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు కార్మికులకు కనీస వేతనాలు నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని చెప్పినా ప్రభుత్వాలు పెడచెవిన పెడుతూ కార్మికులకు నష్టం చేకూర్చే లేబర్ కోడలు వద్దు అని వివిధ రూపాల్లో ఆందోళన చేపట్టినా కూడా 8 గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ 288 జీవోను జారీ చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను విడనాడి కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26 వేల రూపాయలు ఇవ్వాలని కార్మికుల వ్యతిరేకమైన నల్ల చట్టాలు రద్దు చేయాలని లేనియెడల రాబోయే కాలంలో కార్మికులు సమరశీల పోరాటాలకు సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సోమరపు ఎల్లయ్య,కార్మికులు బూర యాకలక్ష్మి,జి యాకమ్మ,టి సుగుణ, చందు, కొమురయ్య, శ్రీను, వీరన్న, సుజాత ,లక్ష్మి, బుజ్జి, సునీత, పద్మజ,లలిత,లక్ష్మి,సమ్మక్క,ఎండి హుస్సేన్, చందు,ఉమా పాల్గొన్నారు.

## సమ్మెకు సంఘీభావం తెలిపిన ఎల్ఐసి ఉద్యోగులు

మహబూబాబాద్ టౌన్,జూలై9,(ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశంలోని కార్మిక సంఘాలు ఒకరోజు సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వడంతో బుధవారం మహబూబాబాద్ జీవితబీమా సంస్థ ఉద్యోగులు సంఘీభావం తెలిపి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. కనీస వేతనం రూ.25వేలుగా నిర్ధారించాలని కోరారు.

# జగిత్యాల జిల్లా అభివృద్ధికి ప్రత్యేక కృషి

- ◆పుష్కరాల వరకు ధర్మపురి క్షేత్రాన్ని తీర్చిదిద్దుతాం
- ◆రైతులకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక దృష్టి సారించండి
- ◆సాగు, తాగునీరు విషయంలో అప్రమత్తంగా ఉండాలి
- ◆అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి
- ◆నిధులు తెచ్చే బాధ్యత నాది..
- ◆ప్రభుత్వ పథకాలు పేదలకు అందేలా చూడాలి
- ◆ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- ◆జగిత్యాల కలెక్టరేట్లో జిల్లా అభివృద్ధిపై సమీక్ష సమావేశం
- ◆హాజరైన ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్, సంజయ్, ఎమ్మెల్సీ రమణ



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





జగిత్యాల జిల్లా అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని, అన్ని రంగాల్లో జిల్లాను ముందు ఉంచుతానని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఇందుకోసం జిల్లా అధికారులు సహకరించాలని, చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. బుధవారం సాయంత్రం జగిత్యాల కలెక్టరేట్లో జిల్లా అభివృద్ధిపై మంత్రి లక్ష్మణ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ఎమ్మెల్సీ రమణ, జగిత్యాల, కోరుట్ల ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్, కే సంజయ్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పాల్గొన్నారు. సాగునీరు, తాగునీరు, విద్యా, వైద్యము, వ్యవసాయము పౌరసరఫరాలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖ,రోడ్లు భవనాల శాఖ ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధితోపాటు వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 2027 సంవత్సరంలో ధర్మపురి క్షేత్రంలో గోదావరి పుష్కరాలు జరగనున్నాయని, వీటిని అద్భుతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. పుష్కరాల్లో భాగంగా ఇప్పటినుంచే ధర్మపురి క్షేత్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ధర్మపురిని ఏ విధంగా అభివృద్ధి చేయాలనే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల సహకారంతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. జగిత్యాల జిల్లాలో అధిక శాతం మంది వ్యవసాయ రంగంపైనే జీవిస్తున్నారని, రైతులకు సాగునీరు విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా తాగునీటి విషయంలోనూ ప్రజలు ఇబ్బందులు పడకుండా జాగ్రత్త పడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. వ్యవసాయ సీజన్ కాబట్టి గ్రామాల్లో యూరియా కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జగిత్యాల జిల్లాను అన్ని రంగాల్లో ముందు ఉంచుతానని, అధికారులు సహకరించాలని పేర్కొన్నారు. అధికారులు బాధ్యతయుతంగా విధులు నిర్వర్తిస్తూ పేదలకు అండగా నిలవాలని, అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సూచించారు.. అభివృద్ధి విషయంలో ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులతో మాట్లాడి నిధులు తెచ్చే బాధ్యత తాను తీసుకుంటానని పేర్కొన్నారు. ప్రభుత్వపరంగా జిల్లా అభివృద్ధికి ఏ విధంగా మేలు జరుగుతుందని అంశంలో తను ఎల్లప్పుడూ ముందుంటానని, ఆ విధంగా ఆలోచించి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చేస్తానని పేర్కొన్నారు. గతంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్గా పనిచేసిన అనుభవం ఉన్న నేపథ్యంలో తన శాఖకు వన్నెతెచ్చే విధంగా పనిచేస్తానని తెలిపారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని చెప్పారు. జగిత్యాల లో నూతన డిగ్రీ కాలేజ్, స్టడీ సర్కిల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లాలో ప్రభుత్వ పథకాలు 100కు 100!! అమలు చేయడంలో అధికారులు బాధ్యతయుతంగా పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా నిబంధనల మేరకు పనిచేయాలని నిరక్ష్యంగా వ్యవహరిస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న ఆలయాల నిర్మాణ పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. అత్యంత పవిత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో తాగునీటి సమస్య పరిష్కారానికి మంత్రి చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో వైద్యపరంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, మెడికల్ కాలేజీలో అన్ని సౌకర్యాలు కల్పించాలని సిబ్బంది భర్తీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు అభివృద్ధి విషయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ గతంలో పెండింగ్లో ఉన్న మన ఊరు మనబడి కార్యక్రమానికి సంబంధించిన నిధులు మంజూరు చేయించాలని మంత్రిని కోరారు. వర్షాకాలం నేపథ్యంలో మున్సిపల్ అధికారులు పట్టణాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా వరద డ్యామేజ్ పనులను సత్వరమే పూర్తి చేయాలని పేర్కొన్నారు. పెండింగ్లో ఉన్న ఆలయ ఆలయ నిర్మాణ పనులను అధికారులు సత్వరమే చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దేవదాయ శాఖ అధికారులు బాధ్యతయుతంగా పనిచేయాలని సూచించారు. ఎమ్మెల్సీ రమణ మాట్లాడుతూ జగిత్యాల లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మరిన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, పిచ్చి మొక్కలు తొలగించాలని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధిలో భాగంగా జగిత్యాల లో కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టాలని కోరారు. జగిత్యాల కళాశాల ఏర్పాటు అయి 60 ఏళ్లు నిండిన నేపథ్యంలో వజ్రోత్సవాలు నిర్వహించాలనీ, ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించాలని సూచించారు. కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తద్వారా టెంపుల్ టూరిజం బాగా డెవలప్ అవుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ సూచించిన అంశాలను తప్పకుండా పరిశీలించి అమలుకు చర్యలు తీసుకుంటామని మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. జిల్లాలో రైతులకు ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఏ సమస్య వచ్చినా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా, ఆర్డిఓ మధుసూదన్ జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరిన తరగతి గదుల కూల్చివేత

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన తరగతి గదులు శిథిలావస్థకు చేరడంతో మున్సిపల్ అధికారులు బుధవారం 6 గదులను కూల్చి వేశారు.గత కొన్ని దశాబ్దాల క్రితం నిర్మించిన తరగతి గదులు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారడంతో కొద్ది రోజుల క్రితం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కళాశాలను సందర్శించి ఇట్టి తరగతి గదులను కూల్చివేయాలని ఆదేశించారు.



దాంతో మున్సిపల్ అధికారులు వాటిని పూర్తిగా కూల్చి వేశారు. రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు వీటిని కూల్చి వేయడం జరిగిందని మునిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## పెద్దపల్లి సమగ్ర అభివృద్ధే లక్ష్యం

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

**-రూ.1.37 కోట్లతక్ష అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి నియోజక వర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. బుధవారం 1.37కోట్ల రూపాయల నిధులతో చీకురాయి, బొజ్జన్నపేట, హనుమంతునిపేట గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు మహిళా శక్తి ట్రైలరింగ్ సెంటర్ భవనంకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలను ఎమ్మెల్యే చేశారు. అనంతరం పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడిరగ్స్ అందజేసి, ముగ్గు పోసి పనులను ప్రారంభించారు. తదనంతరం హనుమంతునిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం కోసం కృషి చేస్తున్నామని, అలాగే సంవత్సరన్నర కాలంలోనే ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నామని, ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ లు నిర్మాణలు చెప్పట్టడం జరుగుతుందని, గ్రామాలను అభివృద్ధి చేయడంతో పాటు మౌళిక వసతులు కలిపించే విధంగా ముందుకు పోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, హౌసింగ్ ఏఈ, మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మాజీ జడ్పీటీసీ బండారి రామూర్తి, మాజీ ఎంపీపీ సందనవేణి రాజేందర్, మార్కెట్ వైస్ చైర్మన్ కుర్ర మల్ల రెడ్డి,మాజీ కౌన్సిలర్లు నుగ్గిళ్ల మల్లన్న, భూతగడ్డ సంపత్, కడర్ల శ్రీనివాస్, కలవేణి మహేందర్, అర్కూరి సంతోష్, ముత్యాలు నరేష్, కరెంగ్గా రమేష్, అంజన్ రావు, తిరుపతి రావు, గుజ్జుల కుమార్, తిరుపతి గౌడ్, శ్రీనివాస్, కుమార్, సదయ్య, రమేష్, లింగరావు, సుధాకర్ రావు, ఓదెల శ్రీనివాస్, సందీప్, మనోజ్, సంపత్ రావు, సుధాకర్ రావు తదితరులున్నారు.

## అయ్యా కలెక్టర్ గారు..

## మా విద్యార్థుల గోస చూడండి!

- సమయానికి బస్ సౌకర్యం లేక ప్రార్ధన గీతానికి అందని విద్యార్థులు
- ఎన్నిసార్లు వినతిపత్రం ఇచ్చిన ఫలితం శూన్యం

వీర్నపల్లి ప్రభాత వార్త:

మండల కేంద్రానికి ఉదయం సాయంత్రం ప్రతి రోజు వీర్నపల్లి మోడల్ స్కూల్ విద్యార్థుల పాఠశాల సమయానికి అనుకూలంగా టి జి ఆర్ టి సి అధికారులు రెండు ప్రత్యేక బస్ లు నడపాలని విద్యార్థులు,పాఠశాల యాజమాన్యం కోరుతున్నారు విద్యార్థుల బస్ సౌకర్యం కోసం ఎన్నిసారు సంబంధిత అధికారులకు వినతిపత్రం ఇచ్చిన ఫలితం మాత్రం శూన్యం,మండల ప్రజాప్రతినిధులకు, ప్రజాసంఘాల నాయకులకు అధికార పార్టీ నాయకులకు చివరికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ కే కే మహేందర్ రెడ్డికి విన్నవించిన విద్యార్థుల పాఠశాల సమయానికి అధికారులు బస్ సౌకర్యం కల్పించలేదు ఉదయం విద్యార్థులు ప్రార్థన గీతం అయ్యాక పది గంటలకు వస్తున్నారు రాత్రి 7 గంటలకు ఇండ్లకు చేరుతున్న విద్యార్థులు ఇప్పటికైనా ఉదయం, సాయంత్రం విద్యార్థులకు అనుకూలంగా రెండు ప్రత్యేక బస్ లు నడిచేవిదంగా చూడాలని అధికారులను, మండల ప్రజాప్రతినిధులను విద్యాశాఖ అధికారులను మోడల్ స్కూల్ విద్యార్థులు పాఠశాల యాజమాన్యం కోరుతున్నారు.



